సాహితీ (గత వారంలోజుల పై విశ్లేషణ)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
అనంతపురం
30-9-2026
బుధవారం
సంపుటి: 32
సంచిక: 241
పేజీలు: 08+4
వెల: 6.50
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam




రంగనాయకుల మండపంలో సింగపూర్ మంత్రి షణ్ముగం, మంత్రి లోకేశ్




## భారత్‌కు 2 గోల్డ్ మెడల్స్




మంగళవారం రామాపురంలో నిర్వహించిన పల్లె పండుగలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రులు నిమ్మల, జనార్ధన్ రెడ్డి తదితరులు

# సేవకులమే..పెత్తందార్లం కాదు

దూసుకు వెళ్తున్న డబులింజన్ పాలన

గ్రామాభివృద్ధిలో పవన్ తనదైన ముద్ర వేశారు

ఉదయగిరి పల్లె పండుగ 3.0 బహిరంగ సభలో సిఎం చంద్రబాబు

**రూ.11,085 కోట్ల అభివృద్ధి పనులకు సిఎం, డి.సిఎం శంకుస్థాపన**

**వింజమూరు (నెల్లూరు), సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, తాము ప్రజలకు సేవకులమే తప్ప పెత్తందార్లం కాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఉదయగిరి నియోజకవర్గం వరికుంటంపాడు మండలం, రామాపురం గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ 3.0కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి రూ.11,085 కోట్ల విలువైన గ్రామీణ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పల్లె పండుగ 3.0లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,700కోట్లతో 6వేల కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, రూ.7,550 కోట్లతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనం చేశారు. అలాగే పాడి రైతుల కోసం రూ.300కోట్లతో 22వేల మినీ గోకులాలు నిర్మాణం, రూ. 225కోట్లతో 50వేల ఎకరాల్లో ఉద్యాన తోటల పెంపకానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, రూ.110కోట్లతో వెయ్యి కిలోమీటర్ల మేర మ్యాజిక్ డ్రెయి న్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు >>2

# మళ్లీ అభిశంసన నోటీసు!



సిఇసిని తొలగించడానికి దూకుడు పెంచిన విపక్షాలు

మూడోసారి నోటీసు ఇచ్చేందుకు రంగం సిద్ధం

నేటి ఇండియా కూటమి భేటీలో కార్యాచరణ ఖరారు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలంటూ విపక్షాలు మళ్లీ దూకుడు పెంచుతున్నాయి. దీనికి సంబంధించి పార్లమెంట్‌లో మరోసారి తొలగింపు నోటీసు ఇవ్వడానికి ప్రతిపక్ష పార్టీలు సమాయత్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై, ఎలక్షన్ కమిషన్ తీరుపై పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. జ్ఞానేష్ కుమార్‌పై అభిశంసన లేదా తొలగింపు నోటీసు ఇవ్వడం విపక్షాలకు ఇది మూడోసారి కావడం గమనార్హం. నిజానికి గతేడాది మార్చి 12న తొలిసారిగా >>2

## 1.58 కోట్ల రేషన్ కార్డులు రద్దు? 2లో

## భారీ సైబర్ మోసం

## విశ్రాంత ఇంజినీరుకు రూ.10కోట్ల టోకరా 2లో



## జ్ఞానేశ్, మోడీ రాజీనామా చేయాలి

సిడబ్ల్యుసి సమావేశంలో తీర్మానం

## కల్కి భగవాన్ అస్తమయం

చెన్నైలోని ఆసుపత్రిలో అస్వస్థతతో కన్నుమూత 2లో



దాదాపు ఐదు దశాబ్దాలుగా ఆధ్యాత్మిక సేవలో భక్తులకు మార్గదర్శనం చేసిన కల్కి భగవాన్

# రూ.35కే కేజి ఉల్లిపాయలు

నేటి నుంచి విజయవాడ రైతు బజార్లలో అమలు

ఆధార్, రేషన్ కార్డు ఆధారంగా కుటుంబానికి నెలకు 2 కేజీలు

మంత్రులు అచ్చెన్నాయుడు, మనోహర్ వెల్లడి






30-9Pg3exHMNWJQEGKOVRSP.qxd:30-9Pg3exHMNWJQEGKOVRSP.qxd 30/09/26 11:47 PM Page 1



# దేశాభివృద్ధిలో వచ్చే 20యేళ్లు అత్యంత కీలకం

- ప్రభుత్వ వ్యవస్థలు, సంస్థల్లో విప్లవాత్మక మార్పులు రావాలి
- పాలనలో కొత్త ఒరవడి.. నైపుణ్యాలే అభివృద్ధికి చోదకశక్తి
- టెక్నాలజీతో పాలనా విధానాలు మరింత సరళీకృతం
- పౌరసేవల్లో నాణ్యతే సామర్థ్యాల పెరుగుదలకు గీటురాయి
- మిషన్ కర్మయోగి దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్‌లో ఎపికి మొదటి స్థానం, తదుపరి స్థానాల్లో కర్ణాటక, ఒడిశా
- సిఎం చేతుల మీదుగా అవార్డులు అందుకున్న మూడు రాష్ట్రాల అధికారులు



మిషన్ కర్మయోగి దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ తొలి సదస్సులో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** దేశాభివృద్ధిలో వచ్చే 20 ఏళ్లు అత్యంత కీలకమని, ఈ కాలంలో ప్రభుత్వ వ్యవస్థలు, సంస్థల్లో విప్లవాత్మక మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలు వేగంగా మారుతున్నాయని, వాటికి అనుగుణంగా ప్రభుత్వ పాలనా విధానాలు, ప్రక్రియలు, ఉద్యోగుల నైపుణ్యాలు కూడా నిరంతరం మెరుగుపడాలని పేర్కొన్నారు. సాంకేతికతను వినియోగించుకోవడంతో పాటు పాత విధానాలు, అనవసర నిబంధనలను సరళీకరించి పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాధన శృంఖల2026 మిషన్ కర్మయోగి ప్రాంతీయ సదస్సును ముఖ్యమంత్రి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన అధికారులు, శిక్షణ సంస్థల ప్రతినిధులు ఈ రెండు రోజుల సదస్సుకు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాల పెంపు, పరిపాలనా నైపుణ్యాల మెరుగుదల, ప్రభుత్వ శిక్షణ సంస్థల సామర్థ్య నిర్మాణంపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చించారు. ప్రభుత్వ శిక్షణ సంస్థలు కేవలం ఉద్యోగులకు కోర్సులు నిర్వహించే కేంద్రాలుగా ఉండకూడదని సీఎం అన్నారు. సవాళ్లను పరిష్కరించడంలో ఉద్యోగుల నైపుణ్యాలను పెంచే సంస్థలుగా అవి మారాలని సూచించారు. ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా, ఆ శిక్షణ వల్ల పాలనలో ఎలాంటి మార్పు వచ్చిందో, ప్రజలకు అందే సేవల్లో ఎలాంటి మెరుగుదల కనిపించిందో కూడా కొలవాల్సిన అవసరం ఉందన్నారు. కోర్సులు పూర్తి చేసి సర్టిఫికెట్లు పొందడం మాత్రమే కెపాసిటీ బిల్డింగ్ కాదని, నేర్చుకున్న అంశాలను ఉద్యోగులు తమ విధుల్లో ఎంతవరకు అమలు చేస్తున్నారు. ప్రజలకు అందే సేవల నాణ్యత ఎంత మెరుగుపడుతోందన్న అంశమే ప్రామాణికత అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**కెపాసిటీ బిల్డింగ్‌లో ఎపికి మొదటి స్థానం:** ప్రభుత్వ ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్‌లో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా మొదటి స్థానాన్ని సాధించింది. ఈ అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, ఎపిఎస్‌డిపిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీఆర్ అలపర్తి అందుకున్నారు. రెండో స్థానంలో నిలిచిన కర్ణాటక, మూడో స్థానంలో నిలిచిన ఒడిశా రాష్ట్రాలకు కూడా సిఎం అవార్డులు అందజేశారు. మిషన్ కర్మయోగి కింద ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 7.89 లక్షల మంది ఉద్యోగులు ఐగాట్‌లో నమోదు అయ్యారని సిఎం తెలిపారు. రాష్ట్రంలో రెండు కోట్లకు పైగా కోర్సులు పూర్తి చేసి దేశంలోని రాష్ట్రాల్లో ఎపి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రెండు కోట్ల సర్టిఫికెట్ల కంటే నేర్చుకున్న అంశాలే కీలకమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అందే సేవల్లో మార్పుగా ఈ అంశాలు కనిపించాలని అని సిఎం అన్నారు. శిక్షణతో ఓ రెవెన్యూ అధికారి పౌరుడి సమస్యను వేగంగా పరిష్కరించటం, ఉపాధ్యాయుడు తరగతి గదిలో మెరుగైన బోధన అందించటం.. పోలీసు అధికారి మరింత మానవీయంగా స్పందించటం ముఖ్యమని స్పష్టం చేశారు.

**టెక్నాలజీ మారింది.. పాలనా విధానాలు మారాలి:** భారత్‌లో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్నా, కొన్ని చోట్ల పాత నిబంధనలు, విధానాలు కొనసాగుతున్నాయని సిఎం చంద్రబాబు అన్నారు. కంప్యూటర్లు వచ్చినా అనవసరమైన పేపర్‌వర్క్ కొనసాగడం, దరఖాస్తులను డిజిటల్ చేసినా అనేక అనుమతులు అవసరం కావడం, ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చినా పౌరులను కార్యాలయాలకు రప్పించడం వంటి విధానాలను మార్చాల్సిన అవసరం ఉందన్నారు. పాత విధానాన్ని డిజిటలైజ్ చేయడం మాత్రమే ఆధునిక పాలన కాదని, మొత్తం ప్రక్రియను మార్పు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రగతిని నిరోధించే అనవసర నిబంధనలను సరళీకరించాలన్నారు.

**శాఖల మధ్య సమాచార మార్పిడి కీలకం:** ప్రభుత్వ శాఖల మధ్య నిరంతరాయంగా సమాచార పంపిణీ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సమాచార వ్యవస్థలు పరస్పరం అనుసంధానమై ఉంటే సమస్యలను సంక్షోభంగా మారక ముందే గుర్తించి పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. సాంకేతికత, విధానాలు, ప్రక్రియలు, ఉద్యోగుల సామర్థ్యాలను సమన్వయం చేసినప్పుడే వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవచ్చని చెప్పారు. 1978లో సంస్కరణలు ప్రారంభించిన చైనా కొన్ని దశాబ్దాల్లోనే తన సామర్థ్యాలను భారీగా పెంచుకుని ఆర్థికంగా ఉన్నతస్థాయికి చేరిందని సిఎం పేర్కొన్నారు. భారత్‌లోనూ అపారమైన అవకాశాలు, వనరులు ఉన్నాయని, ప్రపంచవ్యాప్తంగా భారతీయులు తమ నైపుణ్యాలను నిరూపించుకున్నారని అన్నారు. ఆర్థిక సంస్కరణల తర్వాత భారతీయుల ఆకాంక్షలు మారాయని, వాటికి అనుగుణంగా ప్రభుత్వ వ్యవస్థలు కూడా మారాలని సూచించారు. ప్రపంచంలోని ప్రముఖ సంస్థలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారని, ఆ సామర్థ్యాలను దేశాభివృద్ధికి వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ శిక్షణ సంస్థలు భవిష్యత్తు సవాళ్లను ముందుగానే అంచనా వేసి ఉద్యోగులను సిద్ధం చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని గుర్తించిన 61 శిక్షణ సంస్థలను ఉన్నతి కింద ఐగాట్‌లో అనుసంధానించామని తెలిపారు. అమరావతిలో గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఏర్పాటు దిశగా కూడా పనిచేస్తున్నామని చెప్పారు.

**ఎపికి కెపాసిటీ బిల్డింగ్ పాలసీ:** ఆంధ్రప్రదేశ్ కెపాసిటీ బిల్డింగ్ పాలసీని ప్రవేశపెట్టి, రాష్ట్రంలోని 38 శాఖలకు కెపాసిటీ బిల్డింగ్ ప్రణాళికలు రూపొందించినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగుల సామర్థ్యాలు, నిరంతర అభ్యసనకు కెరీర్ అభివృద్ధిలో తగిన గుర్తింపు ఇవ్వాలని సూచించారు. ప్రతి ఉద్యోగికి ఎదిగే అవకాశం, ప్రతి సంస్థకు మెరుగుపడే అవకాశం, ప్రతి పౌరుడికి దాని ప్రయోజనం అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వం నియంత్రించే వ్యవస్థగా కాకుండా ప్రజలను సాధికారత వైపు నడిపే వ్యవస్థగా మారాలని సీఎం అన్నారు. ప్రజలకు జ్ఞానం, మౌలిక సదుపాయాలు, సాంకేతికత, అవకాశాలను అందించి వారు తమ భవిష్యత్తును తామే నిర్మించుకునేలా చేయడం ప్రభుత్వ బాధ్యతగా పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి దిశగా ప్రభుత్వ యంత్రాంగం సమాయత్తం కావాలని, పి4 వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచే అవకాశం ఉందన్నారు. మిషన్ కర్మయోగి ద్వారా ఉద్యోగులు కేవలం కోర్సులు పూర్తి చేయడం కాకుండా, నేర్చుకున్నదాన్ని విధుల్లో అమలు చేయాలని సూచించారు. లెర్నింగ్ వర్క్‌ఫోర్స్ నుంచి లెర్నింగ్ నేషన్‌గా భారత్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. 2047 వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు ప్రతీ పౌరుడి జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వ యంత్రాంగాలు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ చైర్ పర్సన్ రాధా చౌహాన్, సభ్యురాలు ఆల్కా, ఆ సంస్థ కార్యదర్శి జగదీప్ గుప్తా, ఎపి ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయుష్ కుమార్, మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో మరో కీలక వైద్య సంస్థ

**విజయవాడ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో మరో కీలక వైద్య సంస్థ ఏర్పాటు కానుంది. తుళ్లూరు, అనంతవరం పరిధిలో రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి ఒప్పందం పూర్తయింది. ఈ మేరకు రెయిన్‌బో చిల్డ్రన్స్ మెడికేర్, ఎపిసిఆర్‌డిఎ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. అమరావతి పరిధిలోని రెండు ఎకరాల స్థలంలో 250 పడకల సామర్థ్యంతో ఈ ఆస్పత్రిని నిర్మించనున్నారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి ఏర్పాటుతో అమరావతి, తుళ్లూరు, అనంతవరం పరిసర ప్రాంతాలతో పాటు రాజధాని ప్రాంత ప్రజలకు చిన్నారుల వైద్యం మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## నూతన డిహెచ్‌గా డాక్టర్ వెంకటరమణ

రాష్ట్ర ప్రజారోగ్య శాఖ (డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్) ఇంఛార్జి సంచాలకులుగా డాక్టర్ వెంకట రమణ నియమించాలని ప్రభుత్వ నిర్ణయించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మంగళవారం తెలిపిన ఆమోదం మేరకు వెంకటరమణ డిహెచ్‌గా అధికార బాధ్యతలు స్వీకరించనున్నారు. గత 33 నెలల నుంచి డిహెచ్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌గా సేవలు అందించిన డాక్టర్ కె. పద్మావతి బుధవారం పదవీ విరమణ చేయనున్నారు. అడిషనల్ డైరెక్టర్ (ఎన్‌ఎల్‌ఇపి) హోదాలో పద్మావతి డిహెచ్ ఇంచార్జిగా వ్యవహరించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో ఆమె 37 ఏళ్ల పాటు వివిధ స్థాయుల్లో పనిచేశారు. పోస్టు భర్తీ కోసం ఏడుగురు అధికారుల పేర్లను మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు మంత్రిత్వ శాఖ సూచించింది. వీరిలో ఇద్దరిపై నమోదైన ఆరోపణలపై విచారణ సాగుతోంది. మరో ఇద్దరికి కీలకమైన డిఎంఅండ్ హెచ్‌ఓగా పనిచేసిన అనుభవంలేదు. ఒకరు కేవలం మూడు నెలలు మాత్రమే డిఎం అండ్ హెచ్‌ఓగా (అదనపు బాధ్యతలు) పనిచేశారు. మరొకరు జూన్ మాసంలో పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో డిపిహెచ్‌గా వెంకటరమణ నియామకం జరిగింది. ఈయన ప్రస్తుతం డిపిహెచ్ కార్యాలయంలో అదనపు డైరెక్టర్ (డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం)గా పనిచేస్తున్నారు.

## రెడ్డిగూడెంలో విద్యుద్ఘాతంతో ఇద్దరు మృతి

ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం పరిధిలో విద్యుత్ షాక్‌తో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఈ విషాద ఘటన మంగళవారం రాఘవాపురం సమీపంలోని ఒక మామిడి తోటలో చోటుచేసుకుంది. రాఘవాపురం గ్రామం సమీపంలోని మామిడి తోటలో విద్యుత్ వైర్లను దొంగిలించడానికి వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అక్కడ విద్యుత్ లైన్ల నుంచి తీవ్రమైన విద్యుదాఘాతానికి (కరెంట్ షాక్) గురై ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరణించిన వారిని జంగాలపల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి చెన్నారావు, రెడ్డి నాగరాజులుగా పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న రెడ్డిగూడెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## ఫోన్ విషయంలో గొడవ: ఒకరి దారుణ హత్య

విజయవాడ ఆటోనగర్‌లో ఫోన్ పోయిందన్న విషయంపై తలెత్తిన వివాదం చివరకు హత్యకు దారితీసింది. లారీ క్లీనర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి రాయితో దాడి చేసి హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఫోన్ కనిపించకపోవడంతో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వాదానికి దారితీసినట్లు సమాచారం. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన నిందితుడు లారీ క్లీనర్‌పై రాయితో బలంగా దాడి చేసినట్లు తెలుస్తోంది. తీవ్ర గాయాలతో బాధితుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న పటమట పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని పరిశీలించి ఘటనకు సంబంధించిన వివరాలను స్థానికులు, ప్రత్యక్ష సాక్షుల నుంచి సేకరించారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, హత్యకు సంబంధించిన పూర్తి కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనలో హత్యకు పాల్పడిన వ్యక్తిని పటమట పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఘటనపై కేసు నమోదు చేసిన పటమట పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డి రిమాండ్ పొడిగింపు

మద్యం కేసులో ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డి రిమాండ్‌ను కోర్టు పొడిగించింది. నేటితో మద్యం కేసులో ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డి రిమాండ్ ముగిసింది. గుంటూరు జైలులో ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈ క్రమంలో ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డిని జైలు నుంచి వర్చువల్‌గా ఎసిబి కోర్టులో సిట్ అధికారులు హాజరుపరిచారు. ఈశ్వర్ రిమాండ్‌ను వచ్చే నెల 11కు ఎసిబి న్యాయస్థానం పొడిగించింది. అప్రూవర్‌గా మారేందుకు వేసిన సత్యప్రసాద్ పిటిషన్‌పై విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది.

## హోంగార్డు వెంకటరాజుకు బెయిల్

రౌడీ షీటరు గాదె సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో హోంగార్డు వెంకటరాజుకు కోర్టు బెయిల్ ఇచ్చింది. రూ.30 వేల పూచీకత్తుతో రెండు ష్యూరిటీలు ఇవ్వాలని విజయవాడ కోర్టు పేర్కొంది. ప్రస్తుతం విజయవాడ జైలులో వెంకటరాజు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. గాదె సాయికృష్ణ కేసులో వెంకటరాజు కీలకంగా వ్యవహరించినట్లు అభియోగాలు ఉన్నాయి. ఈ విషయాన్నే అతని రిమాండ్ రిపోర్టులో సిట్ పేర్కొంది.

## రాజశేఖర్ కుటుంబానికి అండగా ఉంటా

- వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ పరామర్శ



**ఒంగోలు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఒంగోలులో పర్యటించారు. ఒంగోలు క్లౌ పేటలోని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ లిడ్‌క్యాప్ ఛైర్మన్ దివంగత కాకుమాను రాజశేఖర్ నివాసానికి వెళ్లిన వైయస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాకుమాను రాజశేఖర్ మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన వైయస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. కాకుమాను రాజశేఖర్ పార్టీకి అందించిన సేవలను ఈ సందర్భంగా వైయస్ జగన్ గుర్తుచేసుకున్నారు. పార్టీ పట్ల నిబద్ధతతో, అంకితభావంతో ఆయన పనిచేశారని పేర్కొన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. రాజశేఖర్ కుటుంబం ఒంటరిది కాదని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని వైయస్ జగన్ భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడి, వారికి ధైర్యం చెప్పిన అనంతరం వైయస్ జగన్ అక్కడి నుంచి తిరుగు ప్రయాణమయ్యారు.

## విశాఖ ఉక్కులో తప్పిన ముప్పు

- ఎస్ఎమ్ఎస్1లో నేలపాలైన ఉక్కుద్రవం



**గాజువాక, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని స్టీల్ మెల్ట్ షాప్ (ఎస్ఎమ్ఎస్1) విభాగంలో మంగళవారం మధ్యాహ్నం ప్రమాదం చోటుచేసుకుంది. సిసిడి సెక్షన్‌లోని మెషిన్2 వద్ద లేడిల్ నంబరు26 ద్వారా వేడి ఉక్కు ద్రవాన్ని బయటకు పంపుతుండగా సాంకేతిక లోపం తలెత్తింది. లేడిల్ స్లైడ్ గేట్ సరిగ్గా మూతపడక పోవడంతో ద్రవీభవించిన ఉక్కు పెద్ద ఎత్తున నేలపాలైంది. ఘటనను గమనించిన సిబ్బంది తక్షణమే అప్రమత్తమయ్యారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి సాంకేతిక లోపాన్ని సరిదిద్ది స్లైడ్ గేట్‌ను మూసివేయడంతో సంభవించాల్సిన ప్రాణ, ఆస్తి నష్టం తప్పిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్లాంట్ అధికారులు, కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు.

**తీరని భయం.. మరోసారి అవే లోపాలు:** సరిగ్గా రెండు నెలల క్రితం ఇదే విభాగంలో లేడిల్ పేలిపోయి క్రూరమైన అగ్నిప్రమాదం సంభవించిన సంగతి విదితమే. ఆ ఘోర దుర్ఘటనలో పలువురు ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు సజీవదహనమై ప్రాణాలు కోల్పోయారు. మళ్లీ అదే సున్నితమైన ప్రాంతంలో సాంకేతిక లోపాలు తలెత్తడం, ఉక్కు ద్రవం లీక్ అవ్వడంపై కార్మిక సంఘాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. యాజమాన్యం తక్షణమే భద్రతా చర్యలు సమీక్షించాలని, రక్షణ ప్రమాణాలను కఠినతరం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణలో పెరిగిన విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. ట్రాన్స్‌కో వర్గాల నివేదిక ప్రకారం ఈ నెల 28, మధ్యాహ్నం 12:56 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా 19,133 మెగావాట్ల (326.70 మిలియన్ యూనిట్ల) గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రాష్ట్రంలో నమోదైన గరిష్ట విద్యుత్ డిమాండ్ ఈ నెల 9న 19,543 మెగావాట్ల మేర నమోదైంది.

# ప్రాణాధార మందులు ఇంత భారమా?

### ఔషధాల ధరలపై 'సుప్రీం' సీరియస్

### అన్నిరకాల మెడిసిన్స్‌పై ఒకే రిటైలర్ మార్జిన్ ఎందుకు అమలుచేయరని ప్రశ్న

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** ప్రాణాలను కాపాడే మెడికల్ ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్స్ ధరలు సామాన్యుడికి మోయరాని భారంగా మారుతున్నాయని దేశ అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ప్రశ్నల వర్షం కురిపించింది. దేశంలోని అన్ని రకాల మందులపై ఒకే రకమైన రిటైలర్ మార్జిన్‌ను ఎందుకు అమలు చేయకూడదని సుప్రీంకోర్టు సూటిగా నిలదీసింది. ఔషధ ధరల నియంత్రణ విధానంలో భాగంగా కొన్ని మందులకు ఇస్తున్న 16 శాతం మార్జిన్‌ను అన్ని రకాల నిత్యావసర, నాన్‌ఇన్సెన్షియల్, పేటెంట్ జెనరిక్ మందులన్నింటికీ ఎందుకు వర్తింపజేయలేరని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కేంద్రాన్ని ప్రశ్నించింది.

మందుల తయారీదారులకు, సామాన్యులకు విక్రయించే ఎంఆర్పీ మధ్య ఉండే భారీ వ్యత్యాసాన్ని గత వార విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఒక క్యాన్సర్ మందు రిటైలర్లకు కేవలం రూ.2,700కే అందజేయబడుతుండగా, అదే మందును పేషెంట్లకు మాత్రం రూ.27,000 ఎమ్ఆర్‌పికి అమ్ముతున్న వైనాన్ని న్యాయస్థానం ఉదాహరణగా పేర్కొంది. దేశంలోని సుమారు 82 శాతం మందులు ధరల నియంత్రణ ఉత్తర్వుల పరిధిలోకి రాకుండా స్వేచ్ఛగా అమ్ముడవు తున్నాయని పిటిషనర్ కిషన్ చంద్ జైన్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ భారీ వ్యత్యాసంపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని న్యాయయంమూర్తులం అభిప్రా యపడ్డారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లోని ఫార్మసీల ద్వారానే రోగులు మం దులు, వైద్య పరికరాలు కొనుగోలు చేయాలంటూ బలవంతం చేయడంపై కూడా సుప్రీంకోర్టు మండిపడింది. ఆసుప త్రుల లోపల ఉండే ఫార్మసీలు చెప్పినంత ధర చెల్లించి మందులు కొనాల్సి వస్తోందని, అసలు రోగులకు బయట కొనుగోలు చేసే స్వేచ్ఛ ఎక్కడ ఉందని కోర్టు ప్రశ్నించింది. ఆసుపత్రులు వసూలు చేస్తున్న గరిష్ట ధరల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. రోగుల బలహీనతను ఆసరా చేసుకుని ఆసుపత్రులు చేస్తున్న ఈ వ్యాపార ధోరణికి అడ్డుకట్ట వేయాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేసింది. ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ మాట్లాడుతూ పేదలకు సరసమైన ధరలకే మందులు అందించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని, మెరుగైన విధానాల రూపకల్పనకు సిద్ధంగా ఉన్నామని కోర్టుకు తెలిపారు. మరోవైపు, ఫార్మా కంపెనీల తరఫున సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ వాదిస్తూ రిటైలర్ ధరలకు, ఎంఆర్పీకి మధ్య కనిపించే భారీ లాభం పూర్తిగా ఫార్మా కంపెనీల వద్దే ఉండిపోదని, సరఫరా గొలుసులోనివివిధ దశలను



పరిశీలించాలని కోర్టును కోరారు. తదుపరి విచారణ అక్టోబర్ 12కి వాయిదా ప్రస్తుతానికి మందుల ధరల నియంత్రణపై సుప్రీంకోర్టు ఎలాంటి తుది ఉత్తర్వులు జారీ చేయనప్పటికీ, న్యాయస్థానం లేవనెత్తిన ప్రశ్నలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మెడికల్ పరికరాలు, మందుల ధరలు మరియు జెనరిక్ మందుల విధివిధానాలపై దాఖలైన పలు పిటిషన్లను విచారించిన ధర్మాసనం తదుపరి విచారణను అక్టోబర్ 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ లోపు ఈ అంశంపై సమగ్ర నివేదిక అందజేయాలని కోర్టు భావిస్తోంది.



## AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

**అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన**

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (రుణ ఖాతా నం.) 23660000142092 & 23660002169206 కంకర జగదీశ్వర్ రెడ్డి (రుణగ్రహీత) కంకర లక్ష్మీదేవి (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ. 10,40,001/- పది లక్షల నలభై వేల ఒక రూపాయి మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 24-సెప్టెంబర్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
డాక్యుమెంట్ ప్రకారం ఇంటి నంబర్ 3-25 సర్వే నంబర్ 67-1, 3వ వార్డు, అసెస్‌మెంట్ నంబర్ 182, బొందలదిన్నె, తాడిపత్రి మున్సిపాలిటీ, అనంతపురం జిల్లా కలిగిన ఇంటి ఆస్తి. ఇంటి కొలతలు: తూర్పు-పడమర 21 అడుగులు లేదా 6.40 మీటర్లు, ఉత్తరం-దక్షిణం 50 అడుగులు లేదా 15.24 మీటర్లు. స్థలం కొలతలు: తూర్పు-పడమర రెండు వైపులా 21 అడుగులు లేదా 6.40 మీటర్లు, ఉత్తరం-దక్షిణం రెండు వైపులా 50 అడుగులు లేదా 15.24 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 116.66 చదరపు గజాలు లేదా 1050 చదరపు అడుగులు. పైన పేర్కొన్న విధంగా నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ RCC పైకప్పుతో, విద్యుత్ ఫిట్టింగ్‌లు మరియు విద్యుత్ కనెక్షన్‌తో కూడిన నిర్మాణం. సరిహద్దులు: తూర్పున కోట రాజశేఖర్ రెడ్డి ఇల్లు, పడమరన బలరామ రెడ్డి ఇల్లు, ఉత్తరాన దారి, దక్షిణాన ఎ. సుధాకర్ రెడ్డి ఇల్లు.

| రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (రుణ ఖాతా నం.) 23660001098686 వి. శివయ్య (రుణగ్రహీత) వీరపాకుల రామలక్షుమ్మ (సహ-రుణగ్రహీత) | 27-ఏప్రిల్-26 రూ. 6,64,707/- ఆరు లక్షల అరవై నాలుగు వేల ఏడు వందల ఏడు రూపాయలు మాత్రమే 27-ఏప్రిల్-26 నాటికి | 24-సెప్టెంబర్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పాతబడిన/శిథిలమైన ఇంటి స్థానంలో ఉన్న ఖాళీ స్థలం ఇంటి నంబర్ 2/803-1, అనంతపురం జిల్లా, తాడిపత్రి పట్టణం, తాడిపత్రి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు, అంబేద్కర్ నగర్ వీధిలో సర్వే నం. 792, తాడిపత్రి గ్రామ పొలాల పరిధిలో ఉన్న ఆస్తి వివరాలు: అసెస్‌మెంట్ నం. 1007017459 ప్రకారం, ఐటమ్ నం. 1 కింద 71 1/2 చదరపు గజాల విస్తీర్ణం మరియు ఐటమ్ నం. 2 కింద ఆగ్నేయ మూలలో 16 1/2 చదరపు గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. సైట్ 1 కొలతలు: తూర్పు-పడమర వైపున 29 1/4 అడుగులు లేదా 8.92 మీటర్లు, ఉత్తరం-దక్షిణం వైపున 22 అడుగులు లేదా 6.71 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 71 1/2 చదరపు గజాలు లేదా 643.5 చదరపు అడుగులు. సైట్ 2 కొలతలు: పడమర వైపున తూర్పు-పడమర దిశలో 5 అడుగులు లేదా 1.50 మీటర్లు, దక్షిణ వైపున ఉత్తర-దక్షిణ దిశలో 29 అడుగులు లేదా 8.84 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 16 1/2 చదరపు గజాలు లేదా 145 చదరపు అడుగులు. ఇంటి కొలతలు: పడమర వైపున తూర్పు-పడమర దిశలో 29 1/4 అడుగులు లేదా 8.92 మీటర్లు, దక్షిణ వైపున ఉత్తర-దక్షిణ దిశలో 22 అడుగులు లేదా 6.71 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 71 1/2 చదరపు గజాలు లేదా 643.5 చదరపు అడుగులు. ఐటమ్ నం. 1 మరియు 2 ల మొత్తం విస్తీర్ణం: 71 1/2 + 16 1/2 చదరపు గజాలు = 88 చదరపు గజాలు. తూర్పున: శ్రీమతి కె.టి. చంద్ర లీలమ్మ గారికి చెందిన ఖాళీ స్థలం మరియు ఇల్లు; పడమరన: శ్రీమతి వి. రంగమ్మ గారి ఖాళీ స్థలం మరియు ఇల్లు. మరియు టి. గంగన్నల ఖాళీ స్థలం, ఉత్తరం: మున్సిపాలిటీ ఖాళీ స్థలం, దక్షిణం: బహిరంగ రహదారి

| రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (రుణ ఖాతా నం.) 24660000182384 మాయకుంటల నారాయణ స్వామి (రుణగ్రహీత), మాయకుంటల పార్వతి (సహ-రుణగ్రహీత), మాయకుంటల అంజినమ్మ (సహ-రుణగ్రహీత) | 22-ఆగస్టు-25 రూ. 13,37,461/- పదమూడు లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే 20-ఆగస్టు-25 నాటికి | 24-సెప్టెంబర్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
అనంతపురం జిల్లా, యాడికి గ్రామం మరియు మండలం రిజిస్ట్రేషన్ జిల్లా: అనంతపురం, ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా: యాడికి పరిధిలో, పాత 6వ వార్డు మరియు కొత్త 2వ వార్డులో ఉన్న సర్వే నంబర్ 485 A1/A లోని 63.33 చదరపు గజాల విస్తీర్ణం గల ఆస్తి ఇక్కడ గతంలో ఉన్న పాత ఇంటి నంబర్ 6/66 / కొత్త ఇంటి నంబర్ 2-248 గల శిథిలావస్థలో ఉన్న ఇంటిని తొలగించిన తర్వాత మిగిలిన ఖాళీ స్థలం. స్థలం కొలతలు: తూర్పు-పడమర వైపు 15 అడుగులు లేదా 4.57 మీటర్లు, ఉత్తర-దక్షిణ వైపు 38 అడుగులు లేదా 11.58 మీటర్లు; మొత్తం వైశాల్యం 63.3 చదరపు గజాలు లేదా 570 చదరపు అడుగులు. ఇంటి కొలతలు: తూర్పు-పడమర వైపు 15 అడుగులు లేదా 4.57 మీటర్లు, ఉత్తర-దక్షిణ వైపు 38 అడుగులు లేదా 11.58 మీటర్లు; మొత్తం వైశాల్యం 63.3 చదరపు గజాలు లేదా 570 చదరపు అడుగులు RCC ఇల్లు మరియు దానిలోని నిర్మాణాలు, అమరికలతో సహా. సరిహద్దులు - తూర్పు: బోయ పెద్ద అడెప్ప ఖాళీ స్థలం, పడమర: నా (చింత కంబగిరి స్వామి) ఇల్లు, ఉత్తరం: బహిరంగ రహదారి, దక్షిణం: జయరాముడు ఇల్లు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది"
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 29/09/2026 ప్రదేశం : అనంతపురం, ఆం.ప్ర.
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

30-9pg4.qxd:30-9pg4.qxd 30/09/26 10:21 PM Page 1



వార్త

మతం మానవుని కోసమే గాని,
మానవుడు మతం కోసం కాదు.

న- అంబేద్కర్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు,చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. ఏ పథకం కింద ఎన్ని కోట్ల రూపాయలు వెచ్చించారో లెక్కలకే అందదు. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలోపాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్య్రంవచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ అందరికీ ఆరోగ్య వసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకు తాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లుగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడుల పరంపర కొనసాగుతూనే ఉన్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యంకావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామనివిర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు.ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. మొన్నటివరకు ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా రక్కసి బారినపడినవారు ఆ మందుల ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. అవికాక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. డెంగ్యూకు సంబంధించి నిరోధక టీకాలు వచ్చాయని చెప్పినా అవి అంతగా పనిచేయడం లేదనే వార్తలు వెల్లుబుకుతున్నాయి. చికెన్‌గున్యా వదిలిపెట్టడం లేదు. దానివల్ల ప్రాణహాని లేకపోయినా నాలుగైదు వారాల పాటు మంచానికే పరిమితం కావాల్సి వస్తున్నది. దీంతో లక్ష్మీపుత్రులకు ఇబ్బంది లేదుకానీ రోజువారీ కూలీనాలి చేసుకునే బీదాబిక్కి చిన్నచిన్న వ్యాపారులు తదితర బడుగు వర్గాల పరిస్థితి అగమ్య గోచరంగామారుతున్నది. ఇక కేన్సర్, గుండెజబ్బులు, కిడ్నీ వ్యాధులు గురించి చెప్పక్కర్లేదు. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతే కాదు, ఆయుర్వేదం, హోమియో, తదితర అన్ని విభాగాలు డాక్టర్లు వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈవిషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. అయితే ఈ వాస్తవాలు ప్రజలకు తెలిసి కూడా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపో తున్నారు? అందుకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్క రోజుల్లోనో, వారంలోనూ, నెల రోజుల్లోనో పెరిగేది కాదు. బాల్యం నుంచి సమతుల్య మైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్ప క్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. అసలు పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటిస్తున్నవారు దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది. ఎక్కడ నుంచి వస్తుంది?మరొకపక్క కాలుష్యం, ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు, నీటి కాలుష్యాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో అక్టోబరు ఒకటి నుంచి కాలుష్యనియంత్రణ కోసంప్రత్యేక చర్యలకు అధి కారగణం శ్రీకారం చుట్టారు. వర్క్‌ఫ్రమ్ హోం లాంటివి కాకుండా కార్ల పార్కింగ్‌కు రెట్టింపు ఫీజులు విధించే కార్యక్రమం చేపట్టారు. దేశవ్యాప్తంగా కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయుకాలుష్యంతో పాటు నీటికాలుష్యం అంతకంతకు పెరిగిపోతున్నది. భారత్‌లో దాదాపు వంద నగరాలకుపైగా ఈ వాయు, నీటి కాలుష్యాలతో అతలాకుతలమవుతున్నాయి. మరొకపక్క వాహనాలు వదులుతున్న పొగ దీనికి తోడవుతున్నది. ఇంకొకపక్క ధూమపానం కూడా ప్రజారోగ్యాన్నిపాడు చేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానం లో మునిగి తేలుతున్నట్లు చెబుతున్నారు. భారత్‌లో ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటు పడ్డారు. ఇందులో బీడిలు తాగేవారే ఎక్కువ. సిగరెట్లు, బీడిలు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. బీడి, చుట్టా,సిగరెట్, హుక్కా రూపు రేఖలు, విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలం పొగాకే. ధూమపానం చేసేవారికే కాదు, వారి చుట్టు పక్కల ఉన్నవారికి కూడా రకరకాల వ్యాధులు వ్యాపింప చేయగల శక్తి దానికిఉంది. మద్యపానం కూడా ప్రజా రోగ్యానికి హానికలిగిస్తున్న విషయం పెద్దలకు తెలియంది కాదు. ప్రజాసంక్షేమమే తమ లక్ష్యమని పదేపదే చెప్పు కునే పాలకపెద్దలు ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి ధనార్జన చేయడం ఎంతవరకు సమంజసమోమనసుపెట్టి ఆలోచించాలి. ఇవేకాదు కల్తీ ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. ఇటీవల తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో జరుగుతున్న ఆకస్మిక దాడుల్లో వందల టన్నుల కొద్దీ కల్తీ వస్తువులు బయటపడుతున్నాయి. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యాలకు కారణమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధక శక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో, ఈ వ్యాధుల నుంచి ఎలా బయటపడాలో పాలక పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి.

పువ్వును గాని, సీతాకోక చిలుకను గాని రూపాన్ని బట్టి నిర్ణయించు గాని, మనిషి విషయంలో మాత్రం అలా చేయకు.



రవీంద్రనాథ్ ఠాగూర్

దూరంగా ఉన్నా ఎప్పుడూ మనసులో ఉండేవారు నిజంగా దగ్గరగా ఉన్నట్లే. దగ్గరగా ఉన్నా ఎప్పుడూ మనుసులో లేనివారు దూరంగా ఉన్నట్లే.



చాణక్యుడు

# ఎల్‌ఎన్‌జి రైళ్లతో కొత్త ఇంధన విప్లవం

**ఎల్‌ఎన్‌జీ రైలు ప్రయోగాన్ని కేవలం ఒక కొత్త రైలు ప్రారంభంగా కాకుండా, రైల్వే ఇంధన విధానంలో జరుగుతున్న మార్పుకు సూచనగా చూడాలి. రేపటి రైల్వే ఎలా ఉండాలి? తక్కువ ఖర్చుతో, తక్కువ కాలుష్యంతో, అధిక సామర్థ్యంతో, సురక్షితంగా, అందుబాటులో ఉండే రవాణా వ్యవస్థగా ఉండాలి. ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి విద్యుత్, ఎల్‌ఎన్‌జీ, హైడ్రోజన్ వంటి వివిధ సాంకేతిక మార్గాలను శాస్త్రీయంగా పరిశీలించాల్సి ఉంటుంది. సబర్మతి పట్టాలపైకి వచ్చిన తొలి ఎల్‌ఎన్‌జీ రైలు అందుకే ఒక చిన్న ప్రయోగం కాదు. అది భారతీయ రైల్వే అడుగులు వేస్తున్న కొత్త ఇంధన మార్గానికి ఒక ప్రారంభ సంకేతం. ఈ ప్రయోగం ఎంతవరకు విజయవంతమవుతుంది? దేశ వ్యాప్తంగా ఎన్ని రైళ్లకు విస్తరిస్తుంది? నిజంగా ఎంత ఇంధనం, ఎంత వ్యయం, ఎంత కాలుష్యం తగ్గుతుంది? ఈ ప్రశ్నలకు సమాధానం రాబోయే సంవత్సరాల పనితీరే ఇవ్వాలి.**

తిప్పర్తి శ్రీనివాస్

భారతీయ రైల్వే చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలైంది. ఇన్నాళ్లూ విద్యుత్, డీజిల్ ఆధారంగా సాగిన రైలు ప్రయాణంలో ఇప్పుడు సహజవాయువు ఆధారిత ద్రవీకృత సహజవాయువు ఎల్‌ఎన్‌జీ అడుగుపెట్టింది. దేశంలోనే తొలి ఎల్‌ఎన్‌జీ ఆధారిత రైలును కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా సెప్టెంబర్ 27న గుజరాత్‌లోని సబర్మతి రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభించారు. ఇది కేవలం మరో రైలును ప్రారంభించడం కాదు. ఇంధన పొదుపు, కాలుష్య నియంత్రణ, నిర్వహణ వ్యయ తగ్గింపు వంటి అంశాలను కలిపి చూస్తే భారతీయ రైల్వే భవిష్యత్తులో మారుతున్న దిశకు ఇది ఒక సంకేతంగా కనిపిస్తోంది. అయితే ఈ రైలు ప్రత్యేకత ఏమిటో ముందుగా తెలుసుకోవాలి. ఇది పూర్తిగా ఎల్‌ఎన్‌జీతో మాత్రమే నడిచే రైలు కాదు. ఎల్‌ఎన్‌జీ-డీజిల్ ద్వంద్వ ఇంధన సాంకేతికతతో పనిచేస్తుంది. అంటే అవసరాన్ని బట్టి అదే ఇంజిన్ ఎల్‌ఎన్‌జీతోనూ, డీజిల్‌తోనూ నడవగలదు. ఎల్‌ఎన్‌జీ అందుబాటులో లేని పరిస్థితుల్లో డీజిల్‌తో ప్రయాణాన్ని కొనసాగించవచ్చు. ఈ సౌలభ్యం ఈ ప్రయోగాన్ని మరింత ఆచరణాత్మకంగా మారుస్తోంది. సబర్మతి సమగ్ర కోచింగ్ డిపోలో 1,400హార్స్‌పవర్‌సామర్థ్యం కలిగిన రెండు డ్రైవింగ్ పవర్ కార్లను ఈ ద్వంద్వ ఇంధన వ్యవస్థకు అనుగుణంగా మార్చారు. వీటిపై 2,000 కిలోమీటర్లకు పైగా ప్రయోగాత్మక పరీక్షలు నిర్వహించినతర్వాత సేవలోకి తీసుకొచ్చారు.అంటే సాంకేతికతను కేవలం ప్రయోగశాలలో పరీక్షించి పట్టాలపైకి తీసుకురాలేదు. వాస్తవ రైలు నిర్వహణ పరిస్థితుల్లోనూ దాని పనితీరును పరిశీలించిన తర్వాతే ప్రారంభించారు. ఈ ప్రయోగంలో ప్రధాన ఆకర్షణ డీజిల్ వినియోగాన్ని తగ్గించడమే. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం ఈ వ్యవస్థలో సుమారు 40 శాతంవరకు డీజిల్ వినియోగాన్ని ఎల్‌ఎన్‌జీ భర్తీ చేయగలదని రైల్వే అంచనా వేస్తోంది. ఒక డ్రైవింగ్ పవర్ కారుకు సంవత్సరానికి సుమారు రూ.11.9 లక్షల వరకు ఇంధన వ్యయం తగ్గవచ్చని, ఎనిమిది బోగీల రైలుకు ఏడాదికి సుమారు రూ.23.9 లక్షల వరకు ఆదా ఉండవచ్చని పరీక్షల ఆధారంగా అంచనా వేసింది. ఇక్కడే అసలు ప్రశ్న వస్తుంది. రైల్వేకు ఇంధన వ్యయం తగ్గితే ప్రజలకు ప్రయోజనం ఏమిటి? ప్రత్యక్షంగా రైలు టికెట్ ధర తగ్గకపోయినా, రైల్వే నిర్వహణ వ్యయం తగ్గడం సంస్థ ఆర్థిక సామర్థ్యాన్ని పెంచుతుంది. దేశవ్యాప్తంగా ఇలాంటి సాంకేతికతను అవసరమైన మార్గాల్లో విస్తరించగలిగితే దీర్ఘకాలంలో ఇంధన వ్యయం, నిర్వహణ ఖర్చులు తగ్గే అవకాశం ఉంటుంది. అంతేకాదు, దిగుమతి చేసుకునే చమురు ఆధారాన్ని కొంత మేర తగ్గించడానికి కూడా ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగం తోడ్పడవచ్చు. మరో ముఖ్యమైన అంశం పర్యావరణం. డీజిల్ దహనం వల్ల కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు, సూక్ష్మ ధూళికణాలు వంటి కాలుష్య కారకాలు విడుదలవుతాయి. ఎల్‌ఎన్‌జీ వినియోగంతో వీటి ఉద్గారాలను తగ్గించే అవకాశం ఉంది. అందువల్ల రైల్వే రవాణాను మరింత పర్యావరణహితంగా మార్చే ప్రయత్నాల్లో ఈ



సాంకేతికతకు స్థానం ఉంది.అయితే ఎల్‌ఎన్‌జీని పూర్తిస్థాయి పరిష్కారంగా చూడటం తొందరపాటు అవుతుంది.భారతీయ రైల్వే ఇప్పటికే విస్తృతంగా విద్యుదీకరణ దిశగా పయనిస్తోంది. విద్యుత్ రైళ్లు పెరుగుతున్న నేపథ్యంలో ఎల్‌ఎన్‌జీ రైళ్ల అవసరం ఏ మార్గాల్లో ఉంటుందన్నది భవిష్యత్తులో కీలకమైన ప్రశ్న. విద్యుదీకరణ సాధ్యం కాని లేదా ఆర్థికంగా తక్షణం సాధ్యంకానిమార్గాల్లో ప్రత్యామ్నాయ ఇంధన సాంకేతికతలు ఉపయోగపడవచ్చు.అందువల్ల ఎల్‌ఎన్‌జీని విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా కాకుండా, అవసరమైన చోట ఉపయోగపడే మధ్యంతర సాంకేతిక పరిష్కారంగా చూడటం సముచితం. ఇక మరోఅంశం ఇంధన మౌలికసదుపాయాలు. ఎల్‌ఎన్‌జీ రైలు పట్టాలపై పరుగులు తీయడం ఒక విషయం. దేశవ్యాప్తంగా వందలాది రైళ్లకు అవసరమైన ఎల్‌ఎన్‌జీ నిల్వ, రవాణా, నింపే కేంద్రాలు ఏర్పాటు చేయడం మరో విషయం. రైలు ఎక్కడ ఆగితే అక్కడ ఎల్‌ఎన్‌జీ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు లేకపోతే ఈ సాంకేతికత విస్తరణకు పరిమితులు ఏర్పడవచ్చు.కాబట్టి రైలు ప్రారంభంతో పాటు ఇంధన సరఫరా వ్యవస్థపైనా సమగ్ర ప్రణాళిక అవసరం. ఇదే సమయంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఎల్‌ఎన్‌జీ అత్యంత తక్కువ ఉష్ణోగ్రత వద్ద ద్రవ రూపంలో నిల్వ చేయబడుతుంది. దాని నిల్వ ట్యాంకులు, సరఫరా వ్యవస్థ, నింపే కేంద్రాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలుఇవన్నీ అత్యున్నత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. భారతదేశం రవాణా రంగంలో కొత్త ఇంధనాల వైపు అడుగులు వేస్తున్న సమయంలో ఈ ప్రయోగానికి మరో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. 2026లోనే దేశంలో ప్రత్యామ్నాయ ఇంధన ఆధారిత రైలు సాంకేతికతలపై దృష్టి పెరుగుతున్న నేపథ్యంలో ఎల్‌ఎన్‌జీ రైలు ఆ ప్రయాణంలో మరో అడుగుగా నిలిచింది. అయితే ఒక రైలును ప్రారంభించడం కంటే ఆ సాంకేతికతను విజయవంతంగా విస్తరించడం చాలా పెద్ద సవాలు. ఇంధనధరలు, సరఫరా స్థిరత్వం,నిర్వహణ ఖర్చులు, భద్రత,ఉద్గారాల వాస్తవ తగ్గింపు, విద్యుదీకరణతో పోలిస్తే దీర్ఘకాలిక ఆర్థికప్రయోజనం వంటి అంశాలపై నిరంతర అధ్యయనం అవసరం. ప్రయోగాత్మక దశలో వచ్చిన ఫలితాలు సానుకూలంగా ఉన్నప్పటికీ, దేశవ్యాప్త విస్తరణకు ముందు మరింత విస్తృతమైన అనుభవం అవసరం. భారతీయ రైల్వే కేవలం ప్రయాణ సాధనం కాదు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. కోట్లాది మంది ప్రజలను, వేలాది టన్నుల సరుకును ప్రతిరోజూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకెళ్లే ఈ వ్యవస్థలో చిన్న ఇంధన పొదుపు కూడా పెద్ద స్థాయిలో గణనీయమైన ఫలితాన్ని ఇవ్వగలదు. అందుకే ఎల్‌ఎన్‌జీ రైలు ప్రయోగాన్ని కేవలం ఒక కొత్త రైలు ప్రారంభంగా కాకుండా, రైల్వే ఇంధన విధానంలో జరుగుతున్న మార్పుకు సూచనగా చూడాలి. రేపటి రైల్వే ఎలా ఉండాలి? తక్కువ ఖర్చుతో, తక్కువ కాలుష్యంతో, అధిక సామర్థ్యంతో, సురక్షితంగా, అందుబాటులో ఉండే రవాణా వ్యవస్థగా ఉండాలి. ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి విద్యుత్, ఎల్‌ఎన్‌జీ, హైడ్రోజన్ వంటి వివిధ సాంకేతిక మార్గాలను శాస్త్రీయంగా పరిశీలించాల్సి ఉంటుంది. సబర్మతి పట్టాలపైకి వచ్చిన తొలి ఎల్‌ఎన్‌జీ రైలు అందుకే ఒక చిన్న ప్రయోగం కాదు. అది భారతీయ రైల్వే అడుగులు వేస్తున్న కొత్త ఇంధన మార్గానికి ఒక ప్రారంభ సంకేతం. ఈ ప్రయోగం ఎంతవరకు విజయవంతమవుతుంది? దేశ వ్యాప్తంగా ఎన్ని రైళ్లకు విస్తరిస్తుంది? నిజంగా ఎంత ఇంధనం, ఎంత వ్యయం,ఎంత కాలుష్యం తగ్గుతుంది? ఈ ప్రశ్నలకు సమాధానం రాబోయే సంవత్సరాల పనితీరే ఇవ్వాలి. పట్టాలపైకి వచ్చిన ఈ కొత్త రైలు ప్రయాణికులను మాత్రమే కాదు భారతీయ రైల్వే భవిష్యత్తును కూడా కొత్త దిశలో నడిపిస్తుందా? అన్నది కాలమే తేల్చాలి.

# మత్తును వీడితేనే మేలైన భవిష్యత్తు!

డా.మోటె చిరంజీవి

మాదకద్రవ్యాల వినియోగం ఒక వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాదు,కుటుంబాన్ని, సమాజాన్ని,చివరకు దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే తీవ్రమైన సమస్య. ముఖ్యంగా యువతలో మత్తు పదార్థాల వినియోగం పెరగడం ఆందోళన కలిగించే అంశం. విద్య,ఉద్యోగ,ఉపాధి, ఆరోగ్యం,కుటుంబ సంబంధాలు,సామాజిక భద్రతపై దీని ప్రభావం పడుతోంది. అందుకే మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటాన్ని కేవలం పోలీసు వ్యవస్థకు పరిమితం చేయకుండా ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉంది. ఈ లక్ష్యంతో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ 2020 ఆగస్టు 15న నషా ముక్త్ భారత్ అభియాన్‌ను ప్రారంభించింది.తొలుత 272 జిల్లాల్లో ప్రారంభమైన ఈ కార్యక్రమం 2023 ఆగస్టు నుంచి దేశంలోని అన్ని జిల్లాలకు విస్తరించింది. అవగాహన, సమాజ భాగస్వామ్యం, చికిత్స, పునరావాసం, తిరిగి సామాజిక జీవితంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమంలో ప్రధానఅంశాలుగా ఉన్నాయి.2026 జూలైలో కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, దేశవ్యాప్తంగా నషా ముక్త్ భారత్ అభియాన్ ద్వారా 29.68 కోట్లకు పైగా ప్రజలకు అవగాహన కల్పించగా,28.29 లక్షల మందికి పైగా చికిత్స, పునరావాస సేవలు అందాయి. విద్యా సంస్థల్లోనూ పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.అయితే గణాంకాలు మాత్రమే సమస్యకు పరిష్కారం కావు. మత్తుకు బానిసైన వ్యక్తిని నేరస్థుడిగా మాత్రమే చూడటంవల్ల సమస్య మరింత సంక్లిష్టమవుతుంది. చికిత్స,కౌన్సెలింగ్, కుటుంబ సహకారం, పునరావాసం,ఉపాధి అవకాశాలు కల్పించడంకూడా అంతే ముఖ్యం. మాదకద్రవ్యాల వినియోగాన్ని తగ్గించడంతోపాటు, దాని బారిన పడిన వారికి తిరిగి గౌరవప్రదమైన జీవితం అందించే వ్యవస్థబలపడాలి. ఇందులో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, వైద్యులు, పోలీసులు, అందరూకీలక పాత్ర పోషించాలి. పాఠశాలలు, కళాశాలల్లో కేవలం హెచ్చరికలు ఇవ్వడం కాకుండా మానసిక ఆరోగ్యం,ఒత్తిడి నిర్వహణ,చెడు స్నేహాల ప్రభావం, మత్తు పదార్థాల వల్ల కలిగే దీర్ఘకాలిక నష్టాలపై నిరంతర అవగాహన అవసరం.మత్తు పదార్థాల సరఫరాను అరికట్టడం ఎంత అవసరమో,వాటికి డిమాండ్‌ను తగ్గించడం కూడా అంతే అవసరం.అందుకే నషా ముక్త్ భారత్ అభియాన్‌లో పోలీసు, ప్రభుత్వ విభాగాలు, వైద్య,విద్యా సంస్థలు, ప్రజా సంఘాలసమన్వయం కీలకం. ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమాన్ని అవగాహనతో పాటు చికిత్స, పునరావాస సేవలతో అనుసంధానిస్తోంది. మత్తు నుంచి బయటపడాలనికోరుకునే వారికి సహాయం అందుబాటులో ఉందనే నమ్మకం కల్పించాలి.కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2018 లో నిర్వహించిన సమగ్రజాతీయ సర్వే మత్తుపదార్థాల వినియోగం తీవ్రతనుస్పష్టంగా వెల్లడించింది.దేశంలో సుమారు 16కోట్లమంది మద్యం,3.1కోట్ల మంది గంజాయి ఉత్పత్తులు, 2.26కోట్ల మంది ఓపియాయిడ్లు వినియోగిస్తున్నట్లు సర్వే అంచనావేసింది. వీరిలో తీవ్రంగా ప్రభావితమైన వారికి చికిత్స, సహాయం అవసరమని కూడాసర్వే గుర్తించింది. ఓపియాయిడ్ల వినియోగదారుల్లో సుమారు 77లక్షలమందికి సహాయం అవసరమని అంచనావేసింది. అత్యంత ఆందోళన కలిగించే అంశం పిల్లలు,కిశోరుల పరిస్థితి. 10-17ఏళ్ల వయస్సులో సుమారు 40లక్షల మంది ఓపియాయిడ్లు,20లక్షల మంది గంజాయి, 20లక్షలమంది సెడేటివ్స్, 30లక్షల మంది ఇన్హేలెంట్స్ వినియోగిస్తున్నట్లు 2018 సర్వేఅంచనా వేసింది.ఇవి ప్రస్తుత పరిస్థితికి సంబంధించిన తాజా లెక్కలు కావు. అందుబాటులో ఉన్న జాతీయ స్థాయి అధికారిక సర్వే గణాంకాలు. నషా ముక్త్ భారత్ అంటే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి అనే నినాదం కాదు.యువతకు ఆరోగ్యకరమైన జీవితం, కుటుంబాలకు భద్రత,సమాజానికి బాధ్యత,బాధితులకు పునరావాసం కల్పించే సమగ్ర ఉద్యమం.మత్తును నిర్మూలించాలంటే భయంతో కాదు.అవగాహనతో ముందుకు సాగాలి.



# ప్రజావాక్కు

### లోకాయుక్త విచారణ నెలకొకసారి జరగాలి

లోకాయుక్త విచారణ నెలకొకసారి జరగాలి లేదా లోకాయుక్త కార్యాలయం విజయవాడలో పెట్టాలి.కర్నూలులో లోకాయుక్త ఉన్నందున శ్రీకాకుళం, విశాఖల నుండి వచ్చేవారు రెండు రోజులు ముందుగా ప్రయాణ సన్నాహాలు చేసుకోవాలి. కర్నూలుకు రైలుసౌకర్యం లేదు.బస్సులు అడవిలో నుండి ఐదారు గంటలు ఘాట్ రోడ్డు ప్రయాణం చెయ్యాలి. చాలాఇబ్బందిగా ఉంటుంది.లోకాయుక్త కార్యాలయం విజయవాడ ఐతే అన్ని జిల్లాలకు అనుకూలంగా ఉంటుంది. నెలకొకసారి విచారణ జరపాలనిలోకాయుక్త ఫిర్యాదుదారులు కోరుకుంటున్నారు. వాయిదాలు కూడా ఎక్కువగా వెయ్యకుండా త్వరగా తీర్పులు చెప్పాలి. అధికారులు సమాచారం ఇవ్వకుండా వాయిదాలు కోరుతున్నారు.ఫైలు కనపడలేదు అంటూ అధికారులు వాయిదాలు కోరుతున్నారు.లోకాయుక్త గారు అలాంటిఅధికారులకు గట్టిగా వార్నింగ్ లాంటిది ఇవ్వాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### భస్మాసుర హస్తం కాబోతున్న కృత్రిమ మేధ

మనిషి సృష్టించిన కృత్రిమమేధవల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశంగా పరిగణింపబడాలంటే ఈ రంగంలో మనిషికంటే వేగంగా పనిచేసేయంత్రాంగం ఉండాలనుకోవడంలో తప్పులేదు. కానీ ఈ మేధవల్ల లాభాల కన్నా నష్టాలే ఎక్కువ కనిపిస్తున్నాయి. ముఖ్యంగా వేలఉద్యోగాలకు ఉద్వాసన చెప్పడం జరిగింది. కొత్తఉద్యోగాలకు గండిపడుతోంది. సైబర్ నేరాలు ఉధృత మవుతున్నాయి. మరొక భయంకరమైన విషయం ఏమంటే ఈ మేధ మనిషి మీదే అధికారం చలాయించే రోజులొచ్చాయని మేధావులు హెచ్చరిస్తున్నారు. మానవ జాతి మొత్తం వినాశానికి దారి తీయగలదని అప్పట్లో స్టీఫెన్ హాకింగ్ ఈమధ్య బిల్‌గేట్స్ హెచ్చరించిన సంగతి మరువకూడదు.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### పెరుగుతున్న అవినీతి

ప్రభుత్వం నెల నెల ఠంచన్‌గా అందించే వేలాది రూపాయల జీతాలతో ఎంతోహుందాగా ఉండాల్సిన కొంతమంది ఉద్యోగులు తమ దగ్గరకు ఏదేని పని నిమిత్తమై వచ్చిన సామాన్యప్రజలనుంచి,చిన్న,సన్న కారు రైతుల నుంచి తమకు కావలసినంత సొమ్మును వసూలు చేస్తున్నారు. కాస్తో,కూస్తో కాసులు గుంజనిదే పని చేయడం లేదు.

- కె.రామారావు, నల్గొండజిల్లా

### పర్యాటకం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక

పర్యాటకం అంటే కేవలం విహారయాత్ర కాదు, అది జీవితాన్ని సమృద్ధిగా మార్చే అనుభవాల ప్రయాణం. ముఖ్యంగా పిల్లలకు పర్యాటకం ఒక ప్రత్యక్ష పాఠశాల వంటిది. తరగతి గదిలో పుస్తకాల ద్వారా నేర్చుకున్న చరిత్ర, భూగోళ శాస్త్రం, సంస్కృతి వంటి అంశాలను స్వయంగా చూసి అర్థం చేసుకునే అవకాశం పర్యాటకం కల్పిస్తుంది. చారిత్రక కట్టడాలు, పుణ్యక్షేత్రాలు,సముద్రతీరాలు,కొండప్రాంతాలు, వన్యప్రాణుల అభయారణ్యాలు సందర్శించడం ద్వారా జ్ఞానం విశాలమవుతుంది.తన గ్రామం లేదా పట్టణం దాటి ఎక్కడికీ వెళ్లని వ్యక్తి జీవిత పుస్తకంలో ఒక్క పేజీ మాత్రమే చదివినట్లే" అనే సామెతలో గొప్ప సందేశం ఉంది.పర్యాటకం మనలో విశాల దృక్పథాన్ని పెంపొందిస్తుంది. వివిధ సంస్కృతులు, జీవనశైలులు, సంప్రదాయాలను అర్థంచేసుకోవడం ద్వారా పరస్పర గౌరవం పెరుగుతుంది. ప్రకృతికి చేరువ కావడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుంది.అందుకే పర్యాటకాన్ని జీవిత కాలాన్ని, జీవిత నాణ్యతను పెంచేసాధనంగా కూడా భావిస్తారు. పర్యాటకం స్థానిక ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కూరగాయల సాగును పెంచాలి

తెలంగాణలో 47శాతం అంటే దాదాపు సగంభూములు ఎర్ర చెలక లేదా ఎర్ర చెక్క భూములు అయినా ఇతర రాష్ట్రాలా నుండి కూరగాయలు దిగుమతిచేసుకోవలసిన పరిస్థితి వచ్చింది. అయితే తెలంగాణలో గతంలో 5.45 లక్షల ఎకరాలలో సాగు అయిన ఎర్ర చెక్క భూముల విస్తీర్ణం నేడు 1.13 లక్షల ఎకరాలకు మాత్రమే పరిమితం అయింది.ఇది రాష్ట్రానికి శారాఘాతమే. తెలంగాణకు అవసరం అయినా కూరగాయలు 40 లక్షల మెట్రిక్ టన్నులు ఐతే తెలంగాణ సమకూర్చేది 25 లక్షల మెట్రిక్ టన్నులు అని గుర్తుపెట్టుకోవాలి. ప్రభుత్వం ఉపాధి హామీ, వీ బీరామ్‌జీని పథకాలను అమలు చేయాలి.

- భారత అవినాష్, జనగామ

### ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రస్తుత మానవ జీవిత పరిణామ క్రమంలో అన్నింటికంటే మొదటి ప్రాధాన్యత మన విలువైన ఆరోగ్యానికి మాత్రమే ఇవ్వాలి. ఆరోగ్యం బాగున్నప్పుడే మనం ఏదైనా సాధించగలం. ఆరుబయట ఆహారం పూర్తిగా విరమించి పౌష్టికాహారం తీసుకుంటేనే మన ఆరోగ్యం బాగుండడంతో పాటు ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉంటుంది.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ఆర్థిక వ్యవస్థలో అన్నదాత స్థానమెక్కడ?

గౌని ఐలయ్య

భారతదేశం ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, 200 సంవత్సరాలు మన దేశాన్ని వలసగా పాలించిన బ్రిటన్‌ను కూడా దాటి ముందుకు పోయామని ప్రధాని, కేంద్రమంత్రులు గొప్పగా చెపుతున్నారు. 2047 నాటికి మన దేశాన్ని ప్రపంచంలోనే శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడం కోసం 'వికసిత్ భారత్' లక్ష్యంతో పనిచేస్తున్నామని, అందులో వ్యవసాయ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని కూడా చెప్పున్నారు. దేశ జనాభాలో సగం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తుండడం, గ్రామీణ ప్రాంతాల్లో ఆ సంఖ్య 70 శాతానికి పైగా ఉండడం,రూపొందించుకున్న రాజ్యాంగం ప్రకారం ఐదు సంవత్సరాలకోసారి ఎన్నికలు జరిపి ప్రభుత్వాలని ఎన్నుకోవాల్సి వున్నకారణంగా వ్యవసాయ రంగం గురించి, రైతు కూలీల అభివృద్ధి గురించి అందరూ మాట్లాడక తప్పటం లేదు. స్వాతంత్య్రం పొందిన కాలం నుండి వ్యవసాయ అభివృద్ధి, రైతాంగ అభివృద్ధి అనే మాటలు మాట్లాడని నేతలు లేరు, ప్రణాళికలు వేయని ప్రభుత్వాలు లేవు. స్వాతంత్య్రం వచ్చిన గత 80 సంవత్సరాల నుండి అమలు చేస్తున్న ఈ ప్రణాళికలు, పథకాలు అన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి తప్ప రైతు కూలీల నిజ జీవితాలలో మార్పులు తీసుకురాలేదు. ప్రపంచీకరణ విధానాలు, ప్రధానంగా ప్రపంచ వాణిజ్య సంస్థలో భారతదేశం భాగస్వామిగా చేరడం,వ్యవసాయ రంగాన్ని కూడా అందులో చేర్చడానికి అంగీకరించడం మన మెడకు ఉరి తాడుగా మారింది. అప్పటి నుండి రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల బారిన పడటం పెరుగుతూనే వుంది. 1995 నుండి 2018 మధ్యకాలంలో సుమారు నాలుగు లక్షల మంది రైతుకూలీలు ఆత్మహత్యలు చేసుకున్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దుస్థితి మరింత పెరిగింది. ఒక్క 2023 సంవత్సరంలోనే 10700 మంది రైతు కూలీలు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రమాదకరంగా మారిన రైతు కూలీల దుస్థితికి ఇది అద్దం పడుతుంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేస్తామని, స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా పంటలకు మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చింది. వాటిని అమలు చేయకపోగా రైతు కూలీలకు నష్టకరమైన కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలను ముందుకు తెచ్చింది. కరోనా కాలంలో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు రైతుల కోపాగ్నికి కారణమయ్యాయి. ఢిల్లీ కేంద్రంగా రైతాంగం సంవత్సర కాలానికి పైగా సాగించిన సమరశీల పోరాటం ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి, కనీస మద్దతు ధర చట్టం కోసం ఒక కమిటీని వేసింది.ఐదు సంవత్సరాలు గడిచినా అది ఇసుమంత కూడా ముందుకు సాగలేదు. పైగా మరో రూపంలో వాటిని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అందులో భాగంగానే డిజిటల్ అగ్రికల్చరల్ మిషన్, నేషనల్ పాలసీ ఫ్రేమ్ వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెట్, జాతీయ సహకారవిధానం పేరుతో కార్పొరేట్ అనుకూల చట్టాలను తీసుకువచ్చింది. రైతులకు తీవ్ర నష్టం కలిగించి కార్పొరేట్ శక్తులకు లాభం కలిగించేందుకు



ఇప్పుడు నూతన విద్యుత్ బిల్లు, విత్తన బిల్లులను సిద్ధం చేసింది. ఇప్పటికే విత్తన రంగంలో 100శాతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తూ ఇప్పుడు విత్తనాలపై బహుళజాతి సంస్థల ఆధిపత్యాన్ని సుస్థిరం చేయడానికి విత్తన బిల్లులో అవకాశం కల్పించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించటంతో పాటు వ్యవసాయ రంగానికి, ఇతర పేద వర్గాలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ పథకాలకు మంగళం పాడేందుకు డిస్కంల ఏర్పాటును,విద్యుత్ బిల్లును ముందుకు తెస్తున్నారు. అటవీ సంరక్షణ నియమాలు కూడా ఆదివాసి రైతు కూలీలకు, వారి హక్కులకు భంగం కలిగించేవే. ఒకవైపు రైతు కూలీల కనీస హక్కులు, సబ్సిడీలను రద్దు చేస్తూ వ్యవసాయ రంగంలో కార్పొరేట్ల చొరబాటుకుబాటలు వేస్తూ దానినే వ్యవసాయ రంగ అభివృద్ధిగా చెపుతున్నారు. ఇప్పటికే భారత రైతాంగం రుణభారంతో కునారిల్లుతున్నది. 52 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల్లో ఉన్నాయని గణాంకాలు తెలియజేస్తున్నాయి. వారిని అప్పుల ఊబినుండి బయట పడవేయడానికి ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు శూన్యం. కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 20లక్షల కోట్లకు పైగా కార్పొరేట్ కంపెనీల అప్పులను రద్దు చేసింది. వారికి ప్రతి సంవత్సరం రెండు లక్షల కోట్లకు పైగా పన్ను రాయితీలిస్తుంది. కేవలం 5లక్షల కోట్ల రూపాయలు కేటాయిస్తే దేశంలోని రైతులను అప్పుల భారం నుండి బయటపడేయవచ్చు. కేంద్రం అలాంటి పని చేయకపోగా రాష్ట్రాలు ఎన్నికల హామీలలో భాగంగా అరకొరగా రైతుల రుణమాఫీ పథకాలు ప్రకటిస్తుంటే వాటి వల్ల బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలు దెబ్బతింటాయని కేంద్రమంత్రులు గగ్గోలు పెడుతున్నారు. ఒకవైపు బడా కార్పొరేట్ శక్తులకు భారీ రాయితీలు ఇస్తూ రైతు కూలీలకు మొండి చేయి చూపుతూ కేంద్ర ప్రభుత్వం రైతు కూలీల అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా వుంది. ఇటీవల కాలంలో భారత ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తోను,యూరోపియన్ దేశాలతోనూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నది. ఈ ఒప్పందాల వల్ల మన రైతులకు లాభం జరుగుతుందని ఊదరగొడుతున్నారు. ప్రపంచంలోనే వ్యవసాయరంగానికి అత్యధిక సబ్సిడీలు ఇస్తున్న దేశంఅమెరికా. అమెరికా రైతు సగటున 464 ఎకరాలలో సేద్యం చేస్తూ సుమారు ఆరు లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం నుండి పొందుతున్నాడు. అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలలో 25నుండి 60శాతం వరకు ప్రభుత్వ నుండి రాయితీలు పొందుతుండగా మన దేశంలో అది కేవలం 4 శాతం మాత్రమే.ఎరువులపై సబ్సిడీని ఎత్తివేస్తూ,వ్యవసాయ రంగానికి బడ్జెట్లో కోతలు విధిస్తూ రైతాంగం నెత్తిపై పెనుభారం మోపుతున్న మన ప్రభుత్వం విదేశీ ఉత్పత్తులతో 'స్వేచ్ఛగా' పోటీ పడమంటున్నారు. భారీ సబ్సిడీలతో సేద్యం చేస్తున్న దేశాల ఉత్పత్తులు తక్కువ ధరకే మన మార్కెట్‌ను ముంచెత్తుతుంటే వాటితో పోటీ పడమంటున్నారు. ప్రభుత్వానికే ఎదురు సబ్సిడీలు ఇస్తూ అప్పులఊబిలో దిగబడి చావలేక, బ్రతకలేక వ్యవసాయం చేస్తున్న మన రైతులకు అది సాధ్యం కానిపని. పైగా అమెరికా లాంటి అగ్రరాజ్యాల ఆదేశాలకు లొంగి విదేశీ వ్యవసాయ ఉత్పత్తులపై 113 శాతం వరకు సుంకాలు వేసే అవకాశం ఉన్నా వాటిని అతి తక్కువ శాతానికి, చివరకు జీరో సుంకాలకు అనుమతించడం మన రైతులను బలిపీఠంపై ఎక్కించడమే. ఇప్పటికే భారతీయ పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. మనం ఎగుమతులు చేస్తున్న ఆహార వాణిజ్య ఉత్పత్తులను కూడా భారీ స్థాయిలో దిగుమతులు అనుమతించడంతో మన వ్యవసాయ రంగంకోలుకోలేని విధంగా నష్టపోతున్నది. కొద్దిమంది కార్పొరేట్ శక్తుల అభివృద్ధి మాత్రమే దేశాభివృద్ధి ఎంతమాత్రం కాదు.వారి సంపదను చూపించి ఇండియా బలమైన ఆర్థిక శక్తిగా అవతరించిందని చెప్పటం ఆత్మ వంచన తప్ప వేరుకాదు. దేశంలో రైతు కూలీల, అట్టడుగు వర్గ ప్రజల కేంద్రంగా అభివృద్ధి జరిగినప్పుడే అది నిజమైన అభివృద్ధి అవుతుంది.

06ATP26_06ATP26.qxd 29-09-2026 PM 10:27 Page 1



## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

పేద ప్రజలకు ఆపద్బాంధవుడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆపదలో ఉన్నవారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్య సమస్యలు, వైద్య ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలకు అండగా నిలవాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలో ఈ 26 మాసాల కాలంలో సుమారు 500 మందికి 4 కోట్ల 50 లక్షలు రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక సహాయాన్ని అందించిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పెనుకొండ మున్సిపల్ చైర్మన్ టిడిపి అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

**ఎంపీ బి కే పార్థసారథి కి బయోడేటా ఇచ్చిన మండల టిడిపి మాజీ మహిళా అధ్యక్షురాలు గాయత్రి**



ఎంపీ బీకే పార్థసారథికి బయోడేటా అందజేస్తున్న దృశ్యం

**పెనుకొండ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో పెనుకొండ మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళకు రిజర్వేషన్ అయితే టిడిపి చైర్మన్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని,17 వ వార్డ్ (లేదా)18 వ వార్డు కౌన్సిలర్ టిడిపి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి కి పెనుకొండ మండల టిడిపి మాజీ మహిళా అధ్యక్షురాలు గాయత్రి తన బయోడేటాను అందజేశారు. మంగళవారం పెనుకొండ పట్టణంలోని హిందూపురం పార్లమెంటు సభ్యులు కార్యాలయంలో ఎంపీ బీకే పార్థసారథి కి బయోడేటాను అందించి తెలుగుదేశం పార్టీకి మండల మహిళా నాయకురాలుగా అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రొద్దం మాజీ ఎంపీపీ నరసింహులు, పెనుకొండ పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు రవిశంకర్, టిడిపి నాయకులు వరప్రసాద్, అనీల్, కొల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్లకు వేతనాలు చెల్లించాలి

**సీపీఐ నాయకుల డిమాండ్**



ఏడీఏ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ధర్మవరం, సెప్టెంబరు 29 ప్రభాతవార్త**

విద్యుత్ శాఖలో గత 20 ఏళ్లుగా మీటర్ రీడర్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విద్యుత్ శాఖ ఇన్‌చార్జ్ ఏడీఏ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగుముదు మాట్లాడుతూ విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికులు రెండు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రతి నెల 5వ తేదీలోపు మీటర్ రీడర్లకు వేతనాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, ఆలస్యం చేయడం సరికాదన్నారు. వేతనాలు అడిగిన కార్మికులను విధుల నుంచి తొలగిస్తామని కాంట్రాక్టర్లు బెదిరిస్తున్నారని ఆరోపించారు. అలాగే 2024 నవంబరు నెలకు సంబంధించిన ఈపీఎఫ్ నిధులు కూడా నామమాత్రంగా చెల్లించారని తెలిపారు. ఈ విషయంపై అధికారులను, కాంట్రాక్టర్లను ప్రశ్నిస్తే ఒకరిపై ఒకరు బాధ్యతను నెట్టుకోవడం సరికాదన్నారు. కార్మికుల సమస్యలను అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పరిష్కరించి, పెండింగ్ వేతనాలు, ఈపీఎఫ్ నిధులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ మీటర్ రీడర్ల సంఘం నాయకులు కిరణ్‌కుమార్, దస్తగిరి, సీపీఐ నాయకులు రవికుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజల సౌకర్యార్థం పశువులపాక కేంద్రం ఏర్పాటు

**- ఎంపీడీఓ ప్రభాకర్‌నాయక్**




పశువులపాక కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజానీకం తమ పశువుల సౌకర్యార్థం ప్రభుత్వం పశువుల పాక కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని ఎంపీడీఓ ప్రభాకర్‌నాయక్ తెలిపారు. మండలంలోని వన్నెదొడ్డి గ్రామంలో పల్లె పండగ 3.0 కార్యక్రమం పురస్కరించుకొని 1.69 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన పశువుల పాక కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, శేషగిరిరావు, నరసింహులు, మల్లికార్జున, గిరిజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నికలు



గురుకుల పాఠశాలలో ఎంపికైన కమిటీ దృశ్యం



కేజీబీవీ పాఠశాలఎంపికైన కమిటీ దృశ్యం



ఆదర్శ పాఠశాల లో ఎంపికైన కమిటీ దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

అమరాపురం మండలంలోని 46 ప్రాథమిక,3 ప్రాథమికోన్నత, 8 ఉన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నికలను గ్రామాల్లో ప్రశాంతంగా జరగడానికి స్థానిక ఎస్సై వలీ బాషా పర్యవేక్షణ చేశారు. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల యందు చైర్మన్ గా వీరాపురం చన్నప్ప, వైస్ చైర్మన్ గా ఉదుగురు తిప్పమ్మ శ్రీనివాస్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అపర్ణ తెలిపారు. అమరాపురం ఉన్నత పాఠశాల యందు కమిటీ చైర్మన్ గా భాగ్యమ్మ, వైస్ చైర్మన్ గా దేవరాజు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రవీంద్ర తెలిపారు. కస్తూరిబా గాంధీ పాఠశాల యందు చైర్మన్ గా నాగరత్నమ్మ, వైస్ చైర్మన్ గా డిఎస్ లిఖిత ఎంపికైనట్లు కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. ఆదర్శ పాఠశాల యందు చైర్మన్ గా దేవగనపల్లి శివకుమార్, వైస్ చైర్మన్ గా ఆలదపల్లి రోజా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రియాంక తెలిపారు. హేమావతి ఉన్నత పాఠశాల యందు చైర్మన్ గా హేమావతి భాగ్యమ్మ సిద్దేశ్వర, వైస్ చైర్మన్ గా గంగమ్మ ఎంపికైనట్లు హెచ్ఎం లీలరాణి తెలిపారు. నాగోనపల్లి ప్రాథమిక పాఠశాల యందు చైర్మన్ గా బిజెపి పిఎస్ రమేష్, వైస్ చైర్మన్ గా సునంద ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కొత్త రాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రశాంతంగా పాఠశాల అభివృద్ధి కమిటీ ఎంపిక పట్ల నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లకు టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల సహకార సంఘం అధ్యక్షుడు గణేష్,ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప,మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, నాయకులు కేఎస్ఎమ్ శివకుమార్ యాదవ్, మద్దనకుంట రఘు, స్టూడియో హనుమంతు, మండల తెలుగు యువత అధ్యక్షుడు హలుకూరు నాగరాజు, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, మాజీ టిడిపి హేమావతి పంచాయతీ కన్వీనర్ గోవిందరాజు, నాగోనపల్లి మాజీ డీలర్ సిద్దేశ్వర, ఎస్ ఎంజారప్ప, కే సిద్ధప్ప, వీరలింగప్ప, మాజీ ఎంపీటీసీనారాయణ, యువ నాయకుడు మంజునాథ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా ధన్వంతరి వైద్యనారాయణస్వామి మండల పూజ

**- భక్తులతో కిక్కిరిసిన ధన్వంతరి స్వామి ఆలయం - 41 రోజుల పూజల అనంతరం మండల పూజ - ధన్వంతరి స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు**

**ధర్మవరం టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త**



శ్రీధన్వంతరి వైద్యనారాయణస్వామి



మండల పూజలో పాల్గొన్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు



మండల పూజలో భాగంగా కలశ పూజ నిర్వహిస్తున్న అర్చకులు

పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవ పురంలో కొలువైన శ్రీధన్వంతరి వైద్యనారాయణస్వామి ఆలయంలో మంగళవారం మండల పూజను వైభవంగా నిర్వహించారు. స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం 41 రోజుల పూజా కార్యక్రమాలు పూర్తికావడంతో మండల పూజను ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కలశ పూజ, గణపతి పూజ, నవగ్రహ పూజ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక హోమాలు నిర్వహించి స్వామి వారికి విశేష పూజలు చేశారు. స్వామి వారిని పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మండల పూజకు బెంగళూరు, చెన్నై, సూరత్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ధన్వంతరి వైద్యనారాయణస్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే ఆరోగ్యం చేకూరడంతోపాటు సర్వదోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన నైరుతిరెడ్డి



గోవిందు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న నైరుతిరెడ్డి

**గుంతకల్లు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నెలగొండ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గోవిందును మంగళవారం ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నైరుతిరెడ్డి పరామర్శించారు. ఇటీవల గోవిందు కడుపునొప్పితో బాధపడుతూ అపెండిక్స్ ఆపరేషన్ చేయించుకొని పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆమె గోవిందును పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఆమె వెంట నియోజకవర్గ మాజీ సోషల్ మీడియా అధ్యక్షులు పాటిల్ జయరామిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు అశోక్, పోలింగ్ బూత్ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, నాయకులు ఆది, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసి ఎన్నికలు



ఎస్ఎంసి కమిటీ సభ్యులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రవి కిరణ్

**కనగానపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

మండలంలోని ప్రాథమిక(34), ప్రాథమికోన్నత (3) ఉన్నత పాఠశాలలు (6) కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (1) ఆదర్శ పాఠశాల తిశి లీళీ (1) తల్లిదండ్రుల కమిటీ (ఎస్ఎంసి)ఎన్నికలు మంగళవారం అధికారులు ప్రశాంతంగా నిర్వహించారు. మండల పరిధిలోని మొత్తం 45 అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీల(ఎస్ఎంసి) ఎన్నికలు సజావుగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారులు కే.అరుణమ్మ, కేటీ. శ్రీదేవి లు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పాఠశాల కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు

**తాడిమర్రి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

పాఠశాలల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎంఈఓ లు కృష్ణమోహన్, వెంకటేష్ తో పాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహించిన కమిటీ ఎన్నికల్లో కూటమి నాయకులు పాల్గొని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల చైర్మన్లుగా సాకే కృష్ణవేణి (తాడిమర్రి) కుళ్లాయమ్మ (ఆత్మకూరు) కే జనార్దన్ నాయుడు (దాడి తోట) పరుశురాముడు (కునుకుంట్ల) బి శివయ్య (పిన్నదరి) డి కవిత (తాడిమర్రి కేజీబీవీ) ఎంపీపీ ఎస్ పాఠశాలల చైర్మన్లుగా మాధవి (ఆత్మకూరు) మమత (భీమరావుపేట) నాగమల్లేశ్వరి (చిల్లకొండయ్య పల్లి) సాంబశివుడు (చిల్లవారిపల్లె) ఈశ్వరమ్మ (సీసీ రేవు) రాము (దాడి తోట) సిసింద్రీ (ఏకపాదం పల్లి) వసుంధర (కునుకుంట్ల) నాగ మునీశ్వరి (కునుకుంట్ల బీసీ కాలనీ) విజయలక్ష్మి (మధ్యలచెరువు) అనసూయమ్మ (మరవ పల్లి) రామస్వామి (మరి మేకలపల్లి) రాజమ్మ (ఎం అగ్రహారం) మహాలక్ష్మి (మోదుగులకుంట) శంకర్ (నాయన పల్లి) అశ్విని (నిడిగిల్లు) శ్రావణి (పెద్దకోట్ల) లక్ష్మీదేవి (పెద్దకోట్ల కాలనీ) మురళి (పిన్నదరి) రవికుమార్ (పుల్లా నారాయణ పల్లి) జ్యోతి (పూల ఓబయ్య పల్లి) జయలక్ష్మి (పుల్లంపల్లి) రాణి (రామాపురం) చంద్రకళ (శివంపల్లి కాలనీ) గౌతమి (తాడిమర్రి బీసీ కాలనీ) నంద కుమారి (తాడిమరి మెయిన్) ఆదినారాయణ మ్మ (తాడిమర్రి ఎస్సీ కాలనీ) రాజశేఖర్ (తురకవారి పల్లి) నాగ బుజ్జి (నర్సింపల్లి) ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. పాఠశాల కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా ఎంపికైన సభ్యులు పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయాలని మండల ప్రజలు కోరారు.

## ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు



ఎస్ఎంఎస్ సభ్యులను, టీడీపీనాయకులను సన్మానిస్తున్న దృశ్యం

**రామగిరి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త**

మండలంలోని 49 పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. అన్ని పాఠశాలల్లో చైర్మన్, వైస్ చైర్మన్‌తోపాటు కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. ముఖ్యంగా ఆయా గ్రామాలలో స్థానిక టీడీపీ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులను అవగాహన పరచి ఈ ఎన్నికలలో పాల్గొనేలా అవగాహన కల్పించారు. పేరూరు గురుకుల పాఠశాలలో నాగేంద్ర స్కూల్ కమిటి చైర్మన్ కాగా ఇదే పాఠశాలలో 5తరగతి నుంచి 10వతరగతి వరకు విద్యాభ్యాసం చేసి అదే పాఠశాలకు చైర్మన్ కావడం విశేషం. కరుకుండ్ల కాలనీ పాఠశాల చైర్మన్‌గా పోతన్న, నసనకోట గురుకుల పాఠశాల చైర్మన్‌గా సౌజన్య, కుంటిమద్ది ఉన్నతపాఠశాల చైర్మన్‌గా నరేంద్ర చారీ, నసనకోట ఉన్నతపాఠశాల చైర్మన్‌గా ఆన్ ఎస్ఆర్‌టి ఎస్టిడి స్థానిక టీడీపీ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులను అవగాహన పరచి ఈ ఎన్నికలలో పాల్గొనేలా అవగాహన కల్పించారు. పేరూరు గురుకుల పాఠశాలలో నాగేంద్రస్కూల్ కమిటి చైర్మన్ కాగా ఇదే పాఠశాలలో 5తరగతి నుంచి 10వతరగతి వరకు విద్యాభ్యాసం చేసి అదే పాఠశాలకు చైర్మన్ కావడం విశేషం. కరుకుండ్ల కాలనీ పాఠశాల చైర్మన్‌గా పోతన్న, నసనకోట గురుకుల పాఠశాల చైర్మన్‌గా సౌజన్య, కుంటిమద్ది ఉన్నతపాఠశాల చైర్మెన్‌గా నరేంద్ర చారీ నసనకోట ఉన్నతపాఠశాల చైర్మన్‌గా మురళీ తదితరులను ఎన్నుకున్నారు. స్థానిక టీడీపీ నాయకులు రామ్మూర్తినాయుడు, రంగయ్య, పరందామ యాదవ్, లక్ష్మీనారాయణరెడ్డి, సుధాకర్, శ్రీదర్ నాయుడు, బెన వెంకటేశ్, బాసీరామాంజి, మురళీ, మనేరు ఓబుళపతి, మారుతీప్రసాద్ పాల్గొన్నారు.

## సజావుగా 45 పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు

**- గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్సై రంగడు యాదవ్**



నరసమ్మ ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

**అగళి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

మండలంలో 45 పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు సజావుగా జరిగినట్లు ఎంఈఓ నాగేంద్ర చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. పి.బ్యాడిగర ఉన్నత పాఠశాల ఎస్ఎంసి ఎన్నికల్లో పాఠశాల చైర్మన్‌గా నరసమ్మ వైస్ చైర్మన్‌గా అశ్వత్ ఎన్నికయ్యారు. కేజీబీవీ కళాశాల ఎస్ఎంసి చైర్మన్‌గా అనుమనపల్లి భూతరాజు ఎన్నికయ్యారు ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా నాగోజప్ప ఎన్నికయ్యారు. అగళి ఉన్నత పాఠశాల అధ్యక్షులుగా బాలకృష్ణ ఉపాధ్యక్షురాలుగా కెంచమ్మ ఎన్నికయ్యారు. మండలంలో 45 పాఠశాలల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సజావుగా ఎన్నికలు జరిగాయి. ఎస్సై రంగడు యాదవ్ ఎన్నికల సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సజావుగా పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలు..!

**- పెద్దముష్టూరు ఎంపీపీఎస్, పెన్నహోబిళం గురుకులంలో కోరంలేక ఎన్నికలు వాయిదా**



ఎస్ఎంసీ ఎన్నికల్లో చేతులెత్తి మద్దతు తెలుపుతున్న దృశ్యం



ఎం.దుర్గన్న, ఎస్.పావనిను సన్మానించిన దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల వ్యాప్తంగా మంగళవారం పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలు సజావుగా జరిగాయి. మండలంలో 66 పాఠశాలలు ఉండగా అందులో 64 పాఠశాలల్లో ఎన్నికలు పూర్తికాగా కోరం లేక పెద్దముష్టూరు గ్రామంలోని ఎంపీపీఎస్, వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని ఏపీఆర్ఐఈఎస్ బీసీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌లో (పెన్న హోబిళం గురుకులం) ఎన్నికలు వాయిదా పడ్డాయని మండల విద్యాధికారులు హెచ్.ఈశ్వరప్ప, పి.రమాదేవి తెలిపారు. ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మెన్‌గా ఎం.దుర్గన్న, వైస్ ఛైర్మెన్‌గా ఎస్.పావని ఎన్నికయ్యారు. ఓబీసీను ఏడుగురు, ఎస్సీల నుంచి ఆరుగురు, ఎస్టీల నుంచి ఒకరు, సీడబ్ల్యూఎస్ఎన్ నుండి ఒకరితోపాటు నిబంధనల మేరకు అంగన్‌వాడీ వర్కర్, ఆశ వర్కర్, పూర్వ విద్యార్థి, ఇద్దరు ఉపాధ్యాయులు కలిపి 20 మందితో (లోకల్ బాడీ నుంచి పెండింగ్) కమిటీ ఏర్పాటైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, టీడీపీ పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, టీడీపీ నాయకులు బోయ సుంకన్న, బుడబుక్కల గోపాల్, ఎం.రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## చాబాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఛైర్మెన్‌గా బోయ ఆకుల వెంకటేశులు

**- పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపిన నూతన కమిటీ**



ఎస్ఎంసీ నూతన ఛైర్మెన్‌ను సన్మానించిన దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మెన్‌గా బోయ ఆకుల వెంకటేశులు, వైస్ ఛైర్మెన్‌గా కురువ నక్కల కేశన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉదయం ఎని ్నకలు జరుగగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పెద్దఎత్తున హాజరై ఎస్ఎంసీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్‌ను స్థానికులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ బాధ్యులు రా ష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, టీడీసీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామి, టీడీపీ నాయకులు చల్లా అనంతయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు లింగమూర్తి, అంగడి తిప్పయ్య, గొరవ గోపాల్, డీలర్ నరసింహులు, సీనియర్ నాయకులు పంపాపతిస్వామి, కమాటం శ్రీనివాసులు, జంగిల్ సాబ్, ఎల్లప్ప, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌పై రైతులకు అవగాహన



మొక్కలు నాటుతున్న దృశ్యం

**ధర్మవరం రూరల్ సెప్టెంబరు 29, ప్రభాతవార్త**

మదనపల్లిలో అక్టోబర్ 2న ప్రారంభం కానున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్పై గొట్లూరు రైతు సేవా కేంద్రంలో క్లస్టర్ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. హబ్ ద్వారా నాణ్యమైన మొక్కలు, అధిక దిగుబడి రకాలు, ఆధునిక ప్యాకేజింగ్, కోల్డ్ స్టోరేజ్, ఆహార శుద్ధి కేంద్రాలు, అంతర్జాతీయ మార్కెటింగ్, విలువ ఆధారిత పరిశ్రమలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికత రైతులకు అందుబాటులోకి వస్తాయని అధికారులు ఉద్యానశాఖ అధికారులు వ్యవసాయ లక్ష్మణనాయక్, వివరించారు. అలాగే ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఫామ్ పాండ్లు, వీడ్ మ్యాట్స్ వంటి సదుపాయాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో, శ్రీనివాసులు, ముస్తఫా, ఆశాజ్యోతితో పాటు గొట్లూరు ఉద్యాన రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసి ఎన్నికలు

**2012 పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు**

**జిల్లాలో 13 పాఠశాలలో ఎన్నికల వాయిదా**

**కొత్తచెరువు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం పాఠశాల యాజమాన్య కమిటీలు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని డీఈవో జీ కృష్ణప్ప ఓ ప్రకటనలో తెలిపారు సత్యసాయి జిల్లాలో మొత్తం 2034 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి ఇందులో తొమ్మిది పాఠశాలలకు జీరో ఎన్రోల్మెంట్ ఉండటం వలన ఎన్నికలు నిర్వహించలేదు మిగిలిన 2025 పాఠశాల గాను2012 పాఠశాలలకు పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలలో భాగంగా చైర్మన్ వైస్ చైర్మన్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది జిల్లాలో 13 పాఠశాలల్లో వివిధ కారణాల వల్ల ఎన్నికలు పెండింగ్ పడినాయని డీఈవో తెలిపారు ఆ పాఠశాలలకు కూడా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అనుమతులతో త్వరలో నిర్వహిస్తామన్నారు ఎన్నికలు ఎప్పుడు నిర్వహించబడేది ఆ యా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేస్తామని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మరియు డిఈఓ తెలిపారు.

07ATP27_07ATP27.qxd 29-09-2026 PM 10:39 Page 1



# అశాస్త్రీయంగా డివిజన్ల విభజన..

- అధికార పార్టీకి కొమ్ముకాసేలా అధికారుల తీరు
- మాజీ మేయర్ మహ్మద్ వసీం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మేయర్ మహ్మద్ వసీం

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

అనంతపురం నగర పాలక సంస్థలో డివిజన్ల విభజన, కుల గణన, బూతుల ఏర్పాటు అశాస్త్రీంగా అధికారులు చేపట్టారని మాజీ మేయర్ మహ్మద్ వసీం విమర్శించారు. తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న కార్పోరేషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిబంధనలకు వ్యతిరేకంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. నగరంలో 2,37,007 మంది ఓటర్లు ఉన్నారని, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఒక్కో డివిజన్‌లో 3,500 నుండి, 4వేల వరకు ఓటర్లు ఉండాలన్నారు. అయితే అధికారులు అధికార పార్టీ నేతలకు మేలు చేకూరేలా డివిజన్ల హద్దులు వారికి అనుకూలంగా విభజించడం వారికి మేలు చేసేలా బూతులను ఏర్పాటు చేయడం కుల గణనను వారికి అనుకూలంగా రూపొందించి, రిజర్వేషన్లు వారికి అనురెకూలంగా ఉండేలా రూపొందిస్తున్నారని ఆయన ఆరోపించారు. అదే విధంగా కుల గణనలో సైతం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి బిసి ఓటర్లను ఓసిలుగా ఓసి ఓటర్లను బిసిలుగా ఇతర కులాలను మార్చి వేసి అస్థవ్యస్థంగా కుల గణనను చేపట్టారని, ప్రధాన పత్రికలతోపాటు పార్టీల నేతలు ఆధారాలతో సహా కమిషనర్‌కు ఫిర్యాదులు చేస్తున్నా కనీసం వాటిని పరిగణలోకి కూడా తీసుకోవడం లేదని ఆయన మండి పడ్డారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వర్తించడం లేదు అనడానికి ఒక్కో డివిజన్‌కు 5955 ఓట్లు కేటాయించడం, మరో డివిజన్‌కు 2141 తక్కువ ఓట్లను కేటాయించడమే నిదర్శనమన్నారు. కేవలం అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు సన్నిహితంగా ఉంటున్న వారికి మ ఏలు చేకూరేలా కొన్ని డివిజన్లలో తక్కువ ఓటర్లను కేటాయించారని ఆయన ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు మారుతుంటారు తప్పా అధికారులు మారరని గుర్తుంచు కోవాలన్నారు. నగర పాలక సంస్థకు స్వయంగా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్‌గా ఉంటున్నారని, డివిజన్ల విభజన, బూతుల కేటాయింపు, కుల గణనలో వస్తున్న లోపాలపై వస్తున్న విమర్శలు, ఆరోపణలపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, అధికారుల తీరు ఇప్పటికైనా మార్చుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పోరేటర్లు, కమల్‌భూషణ్, ఇషాక్, వైసిపి నాయకులు కుళ్లాయిస్వామి, కాకర్ల సీన, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోండి - ఆర్డిఓ ప్రేమంతకుమార్



అర్జీల వివరాలను తెలుసుకుంటున్న ఆర్డిఓ ప్రేమంతకుమార్

**శింగనమల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

అర్జీలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ ప్రేమంతకుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గతంలో ఎస్సీ గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలపై ఆర్డిఓ ప్రేమంత్‌కుమార్ విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శేషారెడ్డి, మండల సర్వేయర్ శరత్, గ్రామ సర్వేయర్లు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

# మూడు పాఠశాలల మినహా అన్ని పాఠశాలల కమిటీ చైర్మన్లు ఏకగ్రీవం



నూతన పాఠశాల కమిటీ చైర్మన్‌ను అభినందిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు

**శింగనమల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**



కెజిబివి పాఠశాల చైర్మన్‌ను అభినందిస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం మండల వ్యాప్తంగా నిర్వహించిన స్కూల్ మేనేజ్ కమిటీ ఎన్నికల్లో మూడు పాఠశాలలు పెరవలి జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్, ఎంపిపి నార్పల పాఠశాలలు మినహా మిగిలిన 48 పాఠశాలల్లో చైర్మన్లు, వైస్ చైర్మన్లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అందులో శింగనమల జిల్లా పరిషత్ హై స్కూల్ స్కూల్ కమిటీ చైర్మన్‌గా పి.శ్రీరాములు, వైస్ చైర్మన్‌గా వద్దే అరుణ, చిన్న జలాలపురం చైర్మన్‌గా ఎస్.ఎరిస్వామి, వైస్ చైర్మన్‌గా సిరినాటి సులోచన, కెజిబివి పాఠశాల చైర్మన్‌గా గౌతమి, వైస్ చైర్మన్‌గా అనసూయ, బండమీదపల్లి జిల్లా పరిషత్ చైర్మన్‌గా వద్దే లావణ్య, వైస్ చైర్మన్‌గా లక్ష్మి, సోదనపల్లి జిల్లా పరిషత్ చైర్మన్‌గా వి.నాగరాజు, వైస్ చైర్మన్‌గా నీలావతి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి, శింగనమల హెచ్ఎం చంద్రకళ, బండమీదపల్లి హెచ్ఎం శోభరాణి, సోదనపల్లి హెచ్ఎం సురాజుద్దీన్, ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ, మాసుల్ చంద్రమోహన్, సి.వెంకటేష్, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, శంకర్‌నారాయణ, కూరగాయల సత్యనారాయణ, జడేజా, మాసుల ప్రకాష్, బెస్త చిన్న ఆంజినేయులు, అక్బర్, నన్నే, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రశాంతంగా పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నికలు



పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మెన్, ఎన్నికైన సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 35 పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు మండల యంఈఓలు నరసింహారెడ్డి, రామాంజినేయులు తెలిపారు. మంగళవారం స్కూల్ కమిటీ ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు హైస్కూల్ విద్యాకమిటీ చైర్మెన్‌గా మండల బొమ్మయ్య, వైస్ చైర్మెన్‌గా లక్ష్మి, కమిటీ సభ్యులుగా మల్లిఖార్జున, మౌనిక, దిలీఫ్, దేవి, సంగీత, నాగేంద్రమ్మ, లక్ష్మి, ప్రభాకర్, ధనుంజయ్య, 15 మందిని ఎంపిక చేశారు. కేజీబీవీ పాఠశాల కమిటీ చైర్మెన్‌గా మజ్జిగ లత, వైస్ చైర్మెన్ మంజుల ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిదేవి మాట్లాడుతూ విద్యార్థి తల్లిదండ్రులకు కమిటీ ఎన్నిక విధానం, సభ్యుల బాధ్యతలను వివరించారు. అనంతరం అర్హులైన తల్లిదండ్రుల నుంచి కమిటీ సభ్యులను ఎంపికకు సంబంధించి ప్రక్రియ చేపట్టారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్‌మాస్టర్ లక్ష్మిదేవి, తెదేపా హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌బాబు, మండల కన్వీనర్ శ్రీనివాసులు, నియోజకవర్గ వాల్మీకి సాధికారక కమిటీ అధ్యక్షుడు కందుల ఓబులపతి, నాయీ బ్రహ్మణ సాధికార కమిటీ సభ్యులు మంగలి అనంద్, మండల ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షుడు పూల ఓబులపతి, తెదేపా నాయకులు మండల అక్కులప్ప, అద్దెప్ప, రామదాసు, మైనార్టీ నాయకుడు బాబా, మజ్జిక ఆశోక్, తిక్కస్వామి, ఉపాధ్యాయులు రామాంజినేయులు, పార్వతి, కుమార్‌రాజా, అనురాధ, పాఠశాల సిబ్బంది, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిస కావద్దండి

**ఈరోజు పల్లె బాటలో ఈగల్"**

**మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం..**




గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్పై గోవింద్ ,ఇన్స్పెక్టర్ వెంకటేష్

**రాప్తాడు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని రాప్తాడు ఎస్సై సి, గోవిందు, ఇన్స్పెక్టర్ వెంకటేష్ పేర్కొన్నారు మంగళవారం ..పల్లె బాటలో ఈగల్.. " కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎవరు కూడా మత్తు పదార్థాల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వివరించడం జరిగిందన్నారు అలాగే ఎన్ డి పి ఎస్ చట్టాలు, చైన్ స్నాచింగ్, రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు, పోలీస్ అత్యవసర సేవలు కొరకు 100/112, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం గురించి వాటి శిక్షలు గురించి వివరించడం జరిగింది ..ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ - 1972 ద్వారా.. గంజాయి/డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని అందించాలని, ..సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని.. వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# రివ్యూ కేఫ్‌లో అగ్నిప్రమాదం

**పెను ప్రమాదం తప్పింది**




రివ్యూ హోటల్లో చెలరేగిన మంటలు ఆర్పి వేస్తున్న ఫైర్ సిబ్బంది

**బళ్లారి, సెప్టెంబర్ 29ప్రభాతవార్త:**

నగరంలోని రేడియో పార్క్ సమీపంలో ఉన్న ఖిరివ్యూ కేఫ్ హౌస్ఖిలో మంగళవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించి, కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు అప్రమత్తం చేయడంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చి, సంభవించబోయే పెను ప్రమాదాన్ని నివారించారు. రివ్యూ హౌస్ సాధారణంగా ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పనిచేస్తుంది; సోమవారం రాత్రి పని ముగించుకున్న తర్వాత యజమానులు కేఫ్‌ను మూసివేసి వెళ్లిపోయినట్లు సమాచారం. మంగళవారం ఉదయం, భవనం నుండి దట్టమైన పొగ వెలువడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక విభాగానికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే చేరుకుని మంటలను ఆర్పివేసి, భవనంలోని ఇతర భాగాలకు వ్యాపించకుండా నిరోధించారు. అయితే, ప్రాంగణమంతా దట్టమైన పొగ అలుముకోవడంతో అగ్నిమాపక ప్రయత్నాలకు ఆటంకం ఏర్పడింది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఏర్పడిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ అగ్నిప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు, అయితే కచ్చితమైన కారణం ఇంకా నిర్ధారించాల్సి ఉంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే, ఖిరివ్యూ హౌస్ఖి లోపల ఉన్న ఫర్నిచర్, ఇతర ఆహార పదార్థాలు అగ్నిప్రమాదంలో ధ్వంసమైనట్లు సమాచారం. అగ్నిమాపక శాఖ త్వరితగతిన స్పందించడంతో అధిక నష్టం జరగాలేదు.

# గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రభుత్వం వినూత్న ఆలోచన

**శింగనమల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించడంతోపాటు తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించే విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో దసరా దమాఖా-స్వచ్ఛరథం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛరథం ద్వారా ప్రతి ఇంటి నుండి పొడి చెత్తను సేకరిస్తూ, చెత్తను బయట పడవేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. 10 కిలోలకు పైగా పొడిచెత్తను అందించిన వారికి లక్కీ డ్రాలో పాల్గొనేందుకు కూపను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రామ్మోహన్, గ్రామస్తులు బోయ సత్యనారాయణ, సి.వెంకటేష్, ఎం.ఆదినారాయణ, మాసుల్ చంద్రమోహన్, శంకర్‌నారాయణ, గురుస్వామి, మాసుల ప్రకాష్, మసూద్ వలి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు, గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# కరువు పరిస్థితులపై కలెక్టర్ ను కలిసిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



కలెక్టర్ కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**అనంతపురం క్రైమ్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

జిల్లాలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులపై సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వి. శ్రీనివాసరావు మంగళవారం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ను కలిసి క్షేత్రస్థాయి పరిస్థితులను వివరించారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 26 వరకు రెండు బృందాలుగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి కరువు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించినట్లు తెలిపారు. వర్షాభావంతో పంటల సాగు గణనీయంగా తగ్గిపోవడంతో పాటు సాగు చేసిన పంటలు కూడా ఎండిపోయాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. ఉద్యాన పంటల పరిస్థితి మరింత దారుణంగా ఉందని తెలిపారు. పుట్లూరు, యల్లనూరు, తాడిపత్రి, నార్పల, శింగనమల, గార్లదిన్నె, ఆత్మకూరు, అనంతపురం రూరల్ ప్రాంతాల్లో పండ్లతోటలను కాపాడుకునేందుకు రైతులు అప్పులు చేసి లోతైన బోర్లు వేస్తున్నారని చెప్పారు. పుట్లూరు ప్రాంతంలో గతంలో 95-100 అడుగులకే నీరు లభించగా, ప్రస్తుతం 1,200-1,600 అడుగుల వరకు బోర్లు వేసినా స్వల్పంగా మాత్రమే నీరు వస్తున్న పరిస్థితిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎండిపోయిన తోటలకు ప్రత్యేక సర్వే నిర్వహించి తగిన పరిహారం అందించాలని కోరారు. పశుగ్రాసం కొరత, ధరల పెరుగుదలతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థికంగా భరించలేని వారు పశువులను అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మరోవైపు ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, భూగర్భ జలాలు అడుగంటడం, హెచ్ఎల్‌సీకి నీటి సరఫరాలో సమస్యల కారణంగా శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాల ద్వారా సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. తాగునీరు, పశుగ్రాసాన్ని అత్యవసరంగా అందించాలని కోరారు. వ్యవసాయ పనులు తగ్గడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక వలసలు పెరుగుతున్నాయని తెలిపారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ, ఆత్మకూరు, కూడేరు, గుత్తి ప్రాంతాల్లో వలస పరిస్థితులు తమ పరిశీలనలోకి వచ్చాయని చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 రోజుల పని, రోజుకు రూ.600 వేతనం కల్పించాలని, వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, చేతివృత్తిదారులకు నెలకు రూ.10 వేల కరువు భృతి ఇవ్వాలని కోరారు. రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని తెలిపారు. గత సంవత్సరాల్లో పరిహారం మంజూరై పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు ప్రస్తుత సంవత్సరం ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు వెంటనే పరిహారం అందించాలని, పెండింగ్ పంటల బీమా కేసులను సత్వరం పరిష్కరించాలని కోరారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, జిల్లా ప్రజలను ఆదుకునేందుకు రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని సీపీఎం డిమాండ్ చేసింది. సాగు చేసిన పంటలకు ఎకరానికి రూ.50 వేలు, బీడు భూములకు రూ.20 వేల పరిహారం ఇవ్వాలని, వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను గుర్తించి పరిహారం వారికి అందించాలని కోరింది. రైతుల రుణమాఫీతో పాటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల ఒత్తిళ్ల నుంచి రైతులను రక్షించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. నాగేంద్ర కుమార్, బాల రంగయ్య, బి. శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, రామ్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఆర్వీ నాయుడు, రామాంజనేయులు, నాగమణి, పరమేష్, అచ్యుత్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎఫ్‌పిజి వ్యాపార ప్రణాళికపై శిక్షణ




శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న నిర్వహకులు

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

నగర శివారు టిటిడిసిలో మంగళవారం ఎఫ్‌పిఓ, ఎఫ్‌పిజి వ్యాపార ప్రణాళికపై ఉరవకొండ, రాయదుర్గం, శింగనమల నియోజకవర్గాలకు సంబంధించిన ఒక ఏపిఎం, ఒక సిసి, ఇద్దరు ఎఫ్‌పిఓ డైరెక్టర్లు, ఇద్దరు ఎఫ్‌పిజి సభ్యులు, ఒక అకౌంటెంట్‌కు శిక్షణ నిర్వహించి, అవగాహన కల్పించారు. డిఆర్‌డిఎ పిడి శైలజ, డిజిటల్ గ్రీన్ ఆర్గనైజేషన్ రిసోర్స్ పర్సన్స్ యశోద, కొండారెడ్డి ,వాసన్ హాజరై అవగాహన కల్పించారు. అడిషనల్ పిడి బి.ఈశ్వరయ్య, ఏపిఎం నారాయణ స్వామి శిక్షణకు హాజరయ్యారు. మిగిలిన నియోజకవర్గాలకు సంబంధించి బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# బళ్లారి కేంద్ర కారాగారంలో సంగీత వేడుక




బళ్లారి సెంట్రల్ జైలులో ఏర్పరిచిన సంగీత కార్యక్రమం

**బళ్లారి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

"తెలిసో తెలియకో చేసిన తప్పుల వల్ల ఖైదీలు ఈ కేంద్ర కారాగారానికి చేరారు. ఇప్పుడు వారు ఆ తప్పులను సరిదిద్దుకుని, వాటిని పునరావృతం చేయకుండా, సమాజంలో మంచి పౌరులుగా జీవించడానికి కృషి చేయాలి. మన ఆందోళనలను తగ్గించడంలో సంగీతం కీలక పాత్ర పోషిస్తుంది; కారాగారం లోపల ఇలాంటి సంగీత కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఖిఆలాప్ సంగీత కళా ట్రస్ట్ఖి తీసుకున్న చొరవ నిజంగా అభినందనీయం," అని ఖిసన్మార్గ గెలేయర బలగఖి అధ్యక్షుడు హెచ్. లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. కేంద్ర కారాగారంలో ఖిఆలాప్ సంగీత కళా ట్రస్ట్ఖి నిర్వహించిన ఖిభావ సంగమఖి సాంస్కృతిక కార్యక్రమాల పరంపరను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జడేశ్ ఎమ్మిగనూరు మాట్లాడుతూ, తమ సంస్థ దాదాపు దశాబ్ద కాలంగా బళ్లారి మరియు ఇతర ప్రాంతాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అనుమతి ఇచ్చినందుకు కేంద్ర కారాగార సూపరింటెండెంట్ వి. కృష్ణమూర్తికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆందోళన మరియు కుంగుబాటుతో సతమతమయ్యే ఖైదీల మనసులను తేలికపరచడంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా సంగీతం ఎంతగానో దోహదపడతాయని ఆయన నొక్కి చెప్పారు. ముఖ్య అతిథిగా హాజరైన తారానాథ్ ఆయుర్వేద ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.ఎం. కోట్రేష్ మాట్లాడుతూ, సంగీతం అన్ని రుగ్మతలకు ఒక ఔషధంగా పనిచేస్తుందని, దానిని వినడం వల్ల ఆందోళనలు తొలగిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేంద్ర కారాగార సూపరింటెండెంట్ వి. కృష్ణమూర్తి మాట్లాడుతూ, ఖిఆలాప్ సంగీత కళా ట్రస్ట్ఖి నిర్వహించిన ఈ కార్యక్రమంలో రంగగీతలు, వచన గానం మరియు జానపద గీతాలు వంటివి ఖైదీలకు వినోదాన్ని అందించడమే కాకుండా, వారి కష్టాలను మర్చిపోయేలా చేశాయని అన్నారు. ఖైదీలు తమ గత తప్పులను సరిదిద్దుకుని, సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని ఆయన కోరారు. వేదికపై అసిస్టెంట్ జైలు సూపరింటెండెంట్ తిమ్మన్న బి. భజంత్రి, సీనియర్ కన్నడ అనుకూల కార్యకర్త కప్పగల్ బి. చంద్రశేఖర్ ఆచార్, మరియు రాఘవ మెమోరియల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పి.ఎం. నటరాజ్ హరీష్ శెట్టి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం, కర్ణాటక రాజ్యోత్సవ పురస్కార గ్రహీత, నాటక కళాకారిణి అయిన వీణా అడోని మరియు ఆమె బృందం ప్రదర్శించిన నాటక గీతాలు, జడేశ్ ఎమ్మానూరు మరియు అతని బృందం పాడిన ఖివచనఖి గీతాలు, మరియమ్మనహళ్లికి చెందిన ప్రఖ్యాత జానపద కళాకారుడు మహంతేష్ మరియు అతని బృందం పాడిన జానపద గీతాలతో కూడిన కార్యక్రమంతో ఖైదీలందరూ ఆనందోత్సాహాలతో మునిగిపోయారు; ఖైదీలు ఈలలు, కేరింతలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆ తర్వాత, హనుమంత అనే ఒక ఖైదీ తన అభిప్రాయాలను పంచుకుంటూ, జైలు సూపరింటెండెంట్ కృష్ణమూర్తి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నాడు. కృష్ణమూర్తి తమను ఒక కుటుంబ పెద్దలా చూసుకుంటూ, జైలులో ఉన్నట్లు కాకుండా ఇంట్లో ఉన్న భావనను కలిగించే వాతావరణాన్ని సృష్టిస్తున్నారని అతను వ్యాఖ్యానించాడు. ఆలప్ సంగీత కళా ట్రస్ట్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాన్ని, ముఖ్యంగా పల్లెటూరి సౌందర్యాన్ని ప్రతిబింబించే జానపద గీతాలను, నాటక గీతాలను తాను ఎంతగానో ఆస్వాదించానని స్పందించారు.

# స్థానిక సంస్థల్లో విజయం సాధిద్దాం..

**అనంతపురం క్రైమ్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల స్ఫూర్తితో వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో అంతకుమించిన విజయాన్ని సాధిద్దామని అనంతపురం అర్బన్ నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. అనంతపురం నగర శివారులోని ఆర్కే ఫంక్షన్ హాల్లో కూటమి పార్టీల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల పరిశీలకుడు మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, అనంతపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకు దేవేంద్రప్ప, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్తో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురంకి కొత్తగా వచ్చిన తనను గత సార్వత్రిక ఎన్నికల్లో 23 వేల మెజార్టీతో గెలిపించడానికి ప్రధానమైన కారణం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, టిడిపి, బిజెపి, జనసేన, నాయకులేనన్నారు. ఆరోజు అందరం కలిసి అంత ఐక్యంగా పనిచేసినందు వల్లే భారీ స్థాయిలో విజయం లభించిందన్నారు. ఇప్పుడు వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా అదే స్ఫూర్తితోనే ముందుకు వెళ్దామని ఆయన పిలుపునిచ్చారు. గతంలో మున్సిపల్ ఎన్నికల్లో ఒక విధ్వంసపూరిత వాతావరణంలో జరిగాయని అభ్యర్థులను పోలింగ్ బూతుల నుంచి బయటకు తీసుకొచ్చి స్టేషన్ లో నిలబెట్టి వైసిపి నాయకులు ఓట్లు వేయించుకున్నారన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండదని రెండేళ్లలో నగరంలో మనం ఎంతో అభివృద్ధి, సంక్షేమం చేశామని.. దాన్నే ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అడుగుదామన్నారు. డివిజన్ దగ్గరనుంచి మేయర్ వరకు సీట్లు ఆశించే వారు ఎంతో మంది ఉన్నారని.. అయితే ఏ పార్టీ వారికి అధిష్టానం టికెట్ ఇచ్చినా అందరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు. మొత్తం 62 డివిజన్లలోనూ విజయం సాధించేలా ముందుకు వెళ్దామన్నారు.

# 20 సంవత్సరాల సమస్యకు కేవలం 3 నెలల్లోనే శాశ్వత పరిష్కారం.

**కూటమి ప్రభుత్వంతో గ్రామీణ ప్రాంతాలకు కొత్త వెలుగు.**

**పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి.**

**రూ.73.95 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులకు భూమి పూజ.**




సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్ , సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

20 ఏళ్ల సమస్యకు కేవలం 3 నెలల్లోనే పరిష్కారంచూపించామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా రుద్రంపేట పంచాయతీ చంద్రబాబునగర్ లోని చైతన్య కాలనీలో మంగళవారం నూతన సిసి రోడ్డుకుఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. 73.95 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల రూపు రేఖలు మారిపోతున్నాయని.. పల్లెలకు కొత్త వెలుగు వచ్చిందన్నారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా అనంతపురం అర్బన్నియోజకవర్గానికి మొత్తం రూ.2.35 కోట్ల నిధులుమంజూరయ్యాయన్నారు. వీటితో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, శరవేగంగా అడుగులువేస్తోందన్నారు. మూడు నెలల క్రితం చైతన్య కాలనీకి పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోసం వచ్చినప్పుడు, స్థానిక ప్రజలు తమ కాలనీలో రోడ్లు లేక పడుతున్న ఇబ్బందులను మా దృష్టికి తెచ్చారన్నారు. గత 20 ఏళ్లుగా ఇక్కడ రోడ్డు సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారని.ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం.. కేవలం 3 నెలల స్వల్ప వ్యవధిలోనే నిధులు మంజూరు చేయించి, నేడు ఇక్కడ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఈ చైతన్య కాలనీ స్వల్ప వర్షాలకే ముంపునకు గురయ్యేదని, ఇప్పుడు కొత్తగా సీసీ రోడ్లతో పాటు పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను కూడా నిర్మిస్తున్నందున ఆ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన వివరించారు. ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందంటూ పల్లె పండుగ ప్రాధాన్యతను ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడి సలీం భాష, డి ఈ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు జేఈ వెంకట శేషయ్య, పంచాయతీ అభివృద్ధి అధికారి రియాజ్ అహ్మద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పంచాయితీ కార్యదర్శి

**ఆత్మకూరు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పంచాయితీ కార్యదర్శి గోపాల్

మండల పరిధిలోని వడ్డిపల్లి టోల్‌గేట్ సమీపాన మంగళవారం రాత్రి రోడ్డుపై నిలుచువున్న ఐచర్ వాహనాన్ని ద్విచక్రవాహనంలో వెలుతున్న పంచాయితీ కార్యదర్శి గోపాల్ డీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. హైవే 1033 సిబ్బంది తెలిపిన వివరాలు మేరకు శింగనమల మండలం నరసాపురం గ్రామాన్నికి చెందిన గోపాల్ బెలుగుప్ప మండలంలోని కాలువపల్లి గ్రామంలో పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడని, మంగళవారం విధులు ముగించుకొని అనంతపురంకు వచ్చే సమయంలో వడ్డిపల్లి టోల్‌గేట్ సమీపాన నిలిచి వున్న వాహనాన్ని వెనుక ఉంచి డీకొనడంతో తలకు తీవ్రగాయాలు తగిలినట్లు తెలిపారు. గాయపడిన గోపాలును హైవే అంబులేన్స్ వాహనంలో తీసుకెళ్లినట్లు సిబ్బంది తెలిపారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. B-11, B-12, Industrial Estate, Anantapur.-515004. Phone:9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No.70088/97. Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.No. HSD/337/18-20 Air Surcharge: Delhi: 40 Ps.